



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

ఆదివారం | 21 సెప్టెంబరు 2025 | పేజీలు 8





జనహృదయనేతకు జన్మదిన
శుభాకాంక్షలు

సంతనూతలపాడు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
నిత్యకృషీవలుడు, మా యువ శాసనసభ్యులు
శ్రీ బి.ఎన్. విజయ్‌కుమార్ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు



Happy Birthday
BOSS

శ్రీ బి.యన్. విజయ్ కుమార్ గారు
శాసనసభ్యులు
సంతనూతలపాడు నియోజకవర్గం



కంకణాల గోపీకృష్ణ
సంతనూతలపాడు ఎస్సీసెల్ అధ్యక్షులు

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## డ్రాయింగ్‌తో మానసిక ప్రశాంతత

నగరం, మేజర్‌న్యూస్: విద్యార్థులు డ్రాయింగ్‌లో పాల్గొనడంవల్ల మానసిక, సృజనాత్మక, శారీరక ప్రయోజనాలున్నాయని, ఒత్తిడి తగ్గించి మానసిక ప్రశాంతతను పెంచేందుకు అద్భుతమైన మార్గమని బీజేపీ మండల కో కన్వీనర్ యల్లాప్రగడ సీతాపతి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఉల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతీయ జనతా పార్టీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ అంకెం శివనాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రాజేశ్వరి, డ్రాయింగ్ టీచర్ పి. బాబురావు, బీజేపీ నాయకులు కొలగాని సునీత, చింతయ్య తదితరులు పాల్గొన్నారు.

## 22 నుంచి షిరిడి సాయిబాబా ఆరాధనోత్సవాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో సోమవారం నుండి 107 వ ఆరాధన ఉత్సవాలు ప్రారంభమవుతున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు రమేష్ బాబు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వేమూరు నియోజకవర్గం అయిదు మండలాల లోని గ్రామాలకు చెందిన 15 మంది అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స లు చేయించుకున్నారు. చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయా నికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో 15 మందికి మొత్తం రూ 10,10,227లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపం లో మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు ఆనందబాబు శనివారం అందించారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సావిత్రి మాట్లాడుతూ మన పరిసరాలు, ప్రకృతి బాగుంటేనే వాటి సంపద పెరుగుతేనే మానవాళి మనుగడ కొనసాగుతుందని ప్రకృతిని సంరక్షించుకోకపోతే మానవాళికి పశు, పక్షి మొత్తం జీవరాశి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని కాబట్టి భావితరాల వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలంటే ప్రకృతిని అడవులను సంరక్షించాలని ప్రతి ఒక్కరం బాధ్యతగా తీసుకొని ఎక్కువ చెట్లను నాటడం వాటిని సంరక్షించటం ఒక బాధ్యతగా చూడాలని ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామర్స్ లెక్చరర్ శ్రీనివాసాచారి, కెమిస్ట్రీ లెక్చరర్ జయసింహ, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమం నిర్వహించారు.

# పర్యావరణ సమతుల్యత కోసం చెట్లు నాటాలి





రేపల్లె, మేజర్‌న్యూస్: పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణం లోని తాలూకా సెంటర్‌లో మొక్కలు నాటారు. వివిధ శాఖల అధికారులు విద్యార్థులు మానవహారంగా నిలబడి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు పచ్చని వారసత్వాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు యజ్ఞం లా మొక్కలు నాటాలన్నారు. ప్రతి మనిషి ఒక చెట్టును నాటితే, ఆ చెట్టు నీడలో అనేకమంది విశ్రాంతి పొందుతారని చెప్పారు. మొక్కలు ఆక్సిజన్ అందిస్తాయని వర్షాలు కురిసేందుకు దోహదపడతాయని, పక్షులు జీవించేందుకు, భూమిని చల్లపరిచేందుకు మొక్కలు అవసరం అన్నారు. అభివృద్ధి చెందుతున్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో పర్యావరణ సమతుల్యతను కాపాడుకునేందుకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పట్టణంలో మంచి వాతావరణం ఏర్పడుతుందని మనకు కావలసిన సాహస సిద్ధమైన ఆక్సిజన్ కూడా బాగా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామలక్ష్మి, కమిషనర్ సాంబశివరావు, తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, పట్టణ సిఐ మల్లికార్జునరావు, ప్రొహిబిషన్ సిఐ దివాకర్, శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్ర రావు, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హరితాంధ్రప్రదేశ్‌లో గ్లోరి యానెట్ సాపాటి



పిట్లలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోనిసంగుపాలెం గ్రామంలో శాసనసభ్యులు నరేంద్ర వర్మ పిలుపు మేరకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర భాగంగా సంగుపాలెం గ్రామపంచాయతీ నందు సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది,వైద్య ఆరోగ్య సిబ్బంది తో కలిసి మొక్కలు నాటిన డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ నవ్యాంధ్ర ప్రదేశ్ హరిత ంధ్రప్రదేశ్‌గా, పరిశుభ్రంగా ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వచ్ఛంద- స్వర్ణాంధ్ర అనే కార్యక్రమంకు పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ వంతుగా తన ప్రదేశాలలో మొక్కలు నాటుకుంటూ, వాతావరణ కాలుష్యాన్ని నివారించుకుంటూ, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పంచాయతీలో అక్కడక్కడ పేరుకుపోతున్న చెత్తాచెదారాన్ని సచివాలయ సిబ్బంది తొలగించాలని ఈ సందర్భంగా సచివాల సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి, సచివాలయ సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## కుటుంబ పోషణలో పురుషులు సహకరించాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కుటుంబ పోషణలో మహిళలకు పురుషులు పూర్తిగా సహకరించాలని కొల్లూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రజని అన్నారు. శనివారం కొల్లూరు గౌడపాలెం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మసోత్సవ వేడుకలను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ రజని మాట్లాడుతూ గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవని అయితే నేడు ఉద్యోగరీత్యా కుటుంబాలు విడివిడిగా ఉంటున్నాయని దీనితో మహిళలకు పురుషుల సహకారం అవసరమన్నారు. భార్య గర్భవతిగా ఉన్నప్పటి నుంచి పిల్లలు పుట్టి వారిని ప్రయోజకులను చేసేంతవరకు కుటుంబంలో పురుషుని భాగస్వామ్యం ముఖ్యమన్నారు. పలు అంశాలపై కుటుంబ పెద్దలకు అవగాహన కల్పించారు. గర్భిణీలు,బాలింతలు సరైన పోషక ఆహారం తీసుకోవడం ద్వారా పలు రుగ్మతల భారి నుంచి రక్షణ పొందుతారన్నారు. అనంతరం స్వచ్ఛత కార్యక్రమం,పోషకాహార విలువలపై సూపర్వైజర్ రజని ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి,నగరాజ కుమారి, రాజ్యలక్ష్మి,అపర్ణ,అరుణ,నీరజ,వనజ,కాశీ విశాలాక్షి, ప్రమీలారాణి,తిరుపతమ్మ,శారద,గర్భవతులు,తల్లులు,పురుషులు పాల్గొన్నారు.

## ముగిసిన రెండు రోజుల శిక్షణ శిబిరం




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయం నందు రెండు రోజులుగా జరుగుతున్న సొంత ఆదాయ వనరుల గురించి శిక్షణ కార్యక్రమం శనివారం తో ముగిసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ దావులూరి లలిత మల్లేశ్వరరావు మాట్లాడుతూ ట్రైనర్లు చెప్పిన అంశాలను పరిగణనలోనికి తీసుకుని ఆయా నిబంధనలను పాటిస్తూ వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించుకుని పంచాయతీకి ఆదాయం వచ్చే పనులను చేయాలన్నారు. అందులో భాగంగా కళ్యాణ మండపాలు నిర్మించడం,షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించడం,సైకిల్ స్టాండ్,పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం, హోర్డింగుల అద్దె వసూలు ఇలాంటి వాటి గురించి ఆలోచన చేయాలని పంచాయతీ కార్యదర్శులకు,సర్పంచ్ లకు తెలియజేశారు. ఇన్చార్జ్ ఎంపీడీవో విజయబాబు మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించి ప్లాస్టిక్ మరియు వర్మీ కంపోస్టు ఎరువు అమ్మకం ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూర్చ వచ్చని అన్నారు. ఆయా పంచాయతీలలో స్థానిక అవసరాలను బట్టి వినూత్నంగా ఆదాయం పెరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు వక్కలగడ్డ సురేష్,దోమ ఉదయ భాస్కర్,పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు మాలకొండయ్య, వేగేశన

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నూతన ఎస్పీగా పదవీ బాధ్యతలు చేపట్టిన బి.ఉమామహేశ్వర్‌ని శనివారం చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీరాల పరిధిలో నెలకొని ఉన్న పలు క్రైమ్ అంశాలను ఎస్పీ బి.ఉమామహేశ్వర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. చీరాల ఎమ్మెల్యేతో పాటు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, కూటమి నేతలు ఉన్నారు.



## కలెక్టర్‌కు మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్‌కుమార్ శుభాకాంక్షలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నూతన కలెక్టరు గా బాధ్యతలు స్వీకరించిన వి.వినోద్ కుమార్ ను శనివారం బాపట్ల కలెక్టరేట్‌లో ఏపీ మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లాలోని పలు అంశాలపై చైర్మన్ కలెక్టర్‌తో చర్చించారు. ముఖ్యంగా ఎస్సీ కార్పొరేషన్ ఆస్తుల పరిరక్షణ, బలోపేతంపై తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడారు. బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త శివన్నారాయణ, ఇతర జనసేన నాయకులు పాల్గొన్నారు.



## స్వయంభు షూటింగ్‌లో ఎమ్మెల్యే

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల వాడరేవు రోడ్డులో నగరవరం వద్ద అటవీ ప్రాంతం లో చిత్రీకరిస్తున్న స్వయంభు షూటింగ్ ప్రాంతాన్ని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సందర్శించారు. సందర్భంగా హీరో నిఖిల్ సిద్ధార్థ్, ప్రొడ్యూసర్ శ్రీకర్, ఫోటోగ్రాఫర్ కేకే సెందిల్ కుమార్, చిత్ర యూనిట్ సభ్యులను షూటింగ్ స్పాట్లో కలిసి ఎమ్మెల్యే ఆల్ ద బెస్ట్ చెప్పారు. చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాద్, యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు తొలి ప్రాధాన్యత

### కొండెపి గురుకుల పాఠశాలకు మెడికల్ కిట్టు అందజేత

### నీట్‌లో తృటిలో ర్యాంకు కోల్పోయిన విద్యార్థులకు దసరా తర్వాత లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభం

### మంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి





టంగుటూరు, మేజర్‌న్యూస్ : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈ పాఠశాలలకు రూ 64 లక్షల రూపాయలకుపైగా విలువైన మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కొండపిలోని గురుకుల పాఠశాలకు మెడికల్ కిట్టును శనివారం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్ట్రెచ్చర్, విద్యార్థుల ఎత్తు, బరువు కొలిచే పరికరం, శరీర ఉష్ణోగ్రత, హిమోగ్లోబిన్ కొలిచే పరికరాలు, నెబులైజర్, ఫొటోస్కోప్, టార్చ్ లైట్, తదితర పరికరాలు ఉండే ఈ కిట్టు రూ.3 లక్షలకుపైగా విలువైనదని చెప్పారు. రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు వారి ఆరోగ్యం పైనా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని చెప్పారు. పిల్లల ఆరోగ్యానికి పూర్తి భద్రత, బాధ్యత వహించడంతో పాటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు రాబట్టేలా కృషి చేయాలని టీచర్లకు ఆయన పిలుపునిచ్చారు. స్టాఫ్ నర్స్ పోస్టులను కూడా త్వరలోనే భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటానని మంత్రి ప్రకటించారు.

**దసరా తర్వాత లాంగ్ టర్మ్ కోచింగ్**

నీట్‌లో తృటిలో ర్యాంకు కోల్పోయిన విద్యార్థులకు దసరా తరువాత విజయవాడలో లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఐఐటి, నీట్ కోచింగ్ సెంటర్లను మూడు నుంచి పదికి పెంచి ఈ ఏడాది అడ్మిషన్లు చేపట్టామన్నారు. ఈ ఏడాది ర్యాంకులు సాధించిన 55 మంది విద్యార్థులను ఇటీవల ముఖ్యమంత్రి అభినందించి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక ప్రోత్సాహం అందచేసినట్లు మంత్రి చెప్పారు. వచ్చే ఏడాది ఈ సంఖ్య 150కి తగ్గకుండా చూడాలని ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆయన తెలిపారు. దానికి అనుగుణంగా పనిచేయాలని సిబ్బందిని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ జయ, డబ్ల్యూహెచ్ఓ శ్రీనివాసాచారి, ఎనిమిది మంది గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్ళు, హెల్త్ సూపర్వైజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## పేదల ఆరోగ్యానికి ఆర్థిక తోడ్పాటు

### 72 మందికి రూ.46,06,737 సిఎం రిలీఫ్ మంజూరు

### లబ్ధిదారులకు నగదు చెక్కులను పంపిణీ చేసిన మంత్రి డా. స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్ : పేదల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించడమే దీనికి నిదర్శనం అన్నారు. కొండపి నియోజకవర్గంలోని అర్హులైన 72మంది లబ్ధిదారులకు రూ.46,06,737 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం తూర్పునాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్య ఖర్చుల వలన పేదలెవరూ ఆర్థికంగా చితికి పోకూడదన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తన నియోజకవర్గంలో ఇప్పటివరకు 817 మందికి రూ.6,95,28,782 ఆర్థిక ప్రయోజనం కల్పించినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు ప్రతి కుటుంబానికి 25లక్షల రూపాయల ఆరోగ్య భీమాను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పారు. 'సంజీవని' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాల సమాచారాన్ని భద్రపరుస్తున్నట్లు తెలిపారు. దీనివలన అనవసరంగా ఆసుపత్రికి వెళ్లకుండా ప్రజల ఆరోగ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడు వారికే తెలియజేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి స్వామి స్పష్టం చేశారు.

## బీచ్ ఫెస్టివల్‌కు ముమ్మరంగా ఏర్పాట్లు

### కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్



సూర్యప్రతినిధి, బాపట్ల: బీచ్ ఫెస్టివల్ వేడుకలు జయప్రదంగా నిర్వహించడానికి అధికారులంతా సమగ్ర ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. సూర్యలంక బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎండిఓలతో శనివారం రాత్రి జిల్లా కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా వేడుకలు అత్యంత వైభవంగా జరపాలని కలెక్టర్ చెప్పారు. ఈ నెల 26 వ తేదీ నుంచి 28 వరకు నిర్వహించే బీచ్ ఫెస్టివల్ ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ప్రారంభిస్తారన్నారు. 27న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారన్నారు. సూర్యలంక తీరం వెంట ఒక కిలోమీటర్ పొడవునా సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో వేడుకలు జరపడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. తొలి రోజు 2 లక్షల మంది పర్యాటకులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. భారీ స్థాయిలో ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా, ట్రాఫిక్ సమస్య లేకుండా జయప్రదంగా వేడుకలు నిర్వహించాలన్నారు. 80 ఫుడ్ కోర్టులు ఉండాలని, అందులో వెజ్, నాన్ వెజ్ స్నాక్స్ వేరువేరుగా ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలు జరిగే ప్రాంతంలో సుమారుగా 10 నుంచి 15 వేల కుర్చీల సిట్టింగ్ ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలపై ప్రతిరోజు క్షేత్ర పరిశీలన, కలెక్టరేట్లో సమీక్ష, వీక్షణ సమావేశాలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, ఉప కలెక్టర్ సాయి బాబా, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, రాష్ట్ర పర్యాటక రంగం ప్రోగ్రాం ఆఫీసర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చీరాలలో ఘరానా మోసం

**సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో ప్రభుత్వ విశ్రాంత వైద్యుడు**

**మనీ ల్యాండరింగ్ పేరుతో రూ.1.10 కోట్ల నగదు స్వాహా**

**డిజిటల్ అరెస్టు పేరుతో వైద్యున్ని భయభ్రాంతులు**

**కంగుతిన్న వైద్యుడు, పోలీసులు ఆశ్రాయించిన వైనం**

**ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్ కేసు నమోదు**




సూర్యప్రతినిధి, బాపట్ల

బాపట్ల జిల్లా చీరాలలో సైబర్ నేరగాళ్ల మోసాలు రోజురోజుకు కొత్త రూపాల్లో బయట పడుతున్నాయి. తాజాగా పట్టణానికి చెందిన ఓ ప్రముఖ రిటైర్డ్ వైద్యుడి జీవితకాల పొదుపు మొత్తాన్ని ఒక్క ఫోన్‌కాల్‌తో దోచుకున్న ఘటన స్థానికంగా సంచలనం రేపుతోంది. వైద్యుడి ఖాతా నుంచి నేరగాళ్లు ఏకంగా దాదాపు రూ.1 కోటి 10 లక్షల నగదు దోచేశారు. సైబర్ నేరగాళ్లు మొదట వైద్యుడి పేరుతో నకిలీ సిమ్ కార్డు సృష్టించారు. ఆ సిమ్ నంబర్‌ను ముంబైలోని తిలక్‌నగర్ ప్రాంతంలో వాడుతూ అసభ్యకరమైన సందేశాలు పంపుతున్నట్లు కేసు నమోదు అయిందని తప్పుడు సమాచారం వైద్యుడికి అందించారు. ఈ కేసులో పేరు రావడం ఖాయం అని భయపెట్టిన నేరగాళ్లు పరిష్కారం కోసం సిబిఐ అధికారి ప్రణయ్‌దయాల్ పేరుతో ఒక నకిలీ వ్యక్తిని రంగంలోకి దించారు. ఈనెల 9న ప్రణయ్ దయాల్ పేరుతో ఒక వ్యక్తి బాధితుడికి వాట్సాప్ కాల్ చేశాడు. ఆ కాల్‌లో ఆయనను నేరుగా డెబిట్ కార్డు వీడియో కాల్‌లో చూపించమని కోరాడు. తరువాత వైద్యుడిపై రెండు కోట్ల రూపాయల మనీ ల్యాండరింగ్ కేసు నమోదయ్యిందని, అందులో రూ.20 లక్షలు కమీషన్ రూపంలో మీ ఖాతాలోకి వచ్చాయంటూ అబద్ధపు ఆరోపణలు గుప్పించాడు. మీరు సహకరించకపోతే కేసులో మిమ్మల్ని అరెస్టు చేస్తాం, జైలులో పెట్టేస్తాం అని బెదిరించి, తన మాటలను నమ్మేలా భయపెట్టాడు. ఆ తరువాత, ఆర్‌బిఐఐ చెక్ కోసం మీ బ్యాంక్ ఖాతాలోని డిపాజిట్లను మ్యూచువల్ ఫండ్ వివరాల రూపంలో చూపించాలి' అని చెప్పాడు.

**24 గంటలు వీడియో కాల్‌లో నేరగాళ్ళు**

ఈ క్రమంలో వైద్యుడి భార్య ఫోన్ నంబర్ కూడా నేరగాళ్లు తీసుకున్నారు. దంపతులు ఇద్దరినీ 24 గంటల పాటు వీడియో కాల్‌లో ఉంచి ప్రతి కదలికను పర్యవేక్షిస్తూ, వారి మనోభావాలను అణచి, నిర్ణయాలు తీసుకోకుండా చేశారు. దీంతో వారు పూర్తిగా నేరగాళ్ల పన్నాగంలో ఇరుక్కుపోయారు. ఈ నేపథ్యంలో ఈనెల 11న నేరగాళ్లు వైద్యుడి భార్య ఐడిఎఫ్‌సి బ్యాంకు ఖాతాలో ఉన్న రూ.1 కోటి ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను క్లోజ్ చేయమని సూచించారు. ఆ మొత్తాన్ని ఎస్ బ్యాంక్ ఖాతా (066394600000400)కు బదిలీ చేయమని ఒత్తిడి చేశారు. వైద్య దంపతులు భయంతో సూచించిన విధంగానే చేసి మొత్తం రూ.1.7 కోట్లను రెండు విడతలుగా ట్రాన్స్‌ఫర్ చేశారు. తరువాత నేరగాళ్లను సంప్రదించడానికి ప్రయత్నించగా, వారి ఫోన్లు స్విచ్ ఆఫ్ కావడంతో మోసపోయామని గ్రహించారు. వెంటనే చీరాల పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న చీరాల వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సైబర్ నేరగాళ్ల ఈ సరికొత్త పద్ధతిని గుర్తించి, ఇతరులు మోసపోకుండా ప్రజలకు జాగ్రత్తలు సూచిస్తున్నారు.

**డిజిటల్ అరెస్టులను నమ్మవద్దు: సిఐ సుబ్బారావు**



ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి డిజిటల్ అరెస్ట్ మోసాలు పెరుగుతున్నాయి. డిజిటల్ అరెస్ట్ పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌కి ఎవ్వరూ భయపడవద్దు అని ఒకటవ పట్టణ సిఐ సుబ్బారావు అన్నారు. సాధారణ ప్రజలు కేసులో మీ పేరు వచ్చింది సిబిఐ నుండి మాట్లాడుతున్నామంటూ వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మి కోట్లు కోల్పోతున్నారు. ఒక చిన్న తప్పిదం జీవితకాల పొదుపును క్షణాల్లో మాయం చేస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం మనకు సౌలభ్యం ఇస్తున్నా దానిని దుర్వినియోగం చేస్తూ నేరగాళ్ల అమాయకులను దోచేస్తున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఖాతాదారుల బ్యాంక్ వివరాలు, డెబిట్/క్రెడిట్ కార్డు నంబర్లు, ఓటీపీలు ఎవరికీ చెప్పకండి అన్నారు. అనుమానాస్పద వాట్సాప్ కాల్స్ లేదా మెసేజ్‌లు వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు.నిజమైన సీబీఐ, ఆర్బీఐ లేదా ఇతర ప్రభుత్వ సంస్థలు ఎప్పుడూ వాట్సాప్ కాల్ ద్వారా వ్యక్తిగత వివరాలు అడగరని స్పష్టం చేశారు.

సూర్య
www.suryaa.com











# పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం

**ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం - పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత**

**'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'లో ప్రజలు భాగస్వాములు కావాలి**

**బాపూజీకాలనీలో మొక్కలు నాటిన మంత్రి డాక్టర్ స్వామి, కలెక్టర్ రాజాబాబు**

టంగుటూరు, మేజర్‌న్యూస్ : గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రతగా పచ్చదనంతో విరాజిల్లాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గత పది నెలల నుండి ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుచున్నదని, ప్రజలు ఈ కార్యక్రమం లో భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం ఉదయం టంగుటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని బాపూజీకాలనీలో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పాల్గొని రహదారి వెంబడి గృహాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి రెండు పండ్ల మొక్కలను ఇవ్వడంతో పాటు రహదారుల వెంబడి, ప్రభుత్వ భూముల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాలయాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుచున్నదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





సహకారంతో రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించుకోవడంతో పాటు పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచుకునేందుకు ప్రజలను భాగస్వాములను చేసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం వలన రాష్ట్ర ఆనందదాయకంగా, ఆరోగ్యదాయకంగా ఉంటుందన్నారు. ప్రతి ఇంటిలో వేరు చేసిన తడి చెత్త, పొడి చెత్తను పంచాయతీ సిబ్బంది సేకరించి డంపింగ్ యార్డులకు తరలించి సంపద సృష్టించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి రెండు మొక్కలు చొప్పున ఇవ్వడం జరుగుచున్నదన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ అనే నినాదాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్ళాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం గత డిసెంబర్ మాసం నుండి ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కొక్క నెల ఒక్కొక్క థీమ్‌తో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం తన ఇంటిని శుభ్రంగా ఉంచుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాల్లో భాగస్వాములై నా ఇల్లు, నా వార్డు, నా గ్రామం, నా మండలం, నా జిల్లా, నా రాష్ట్రం, నా దేశం పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉండాలి అనే లక్ష్యంతో కృషి చేసి భావితరాలకు మంచి సమాజాన్ని అందించాల్సిన భాద్యత ఉందన్నారు. బాపూజీ కాలనీ ప్రజలు కొన్ని సమస్యలను తెల్పడం జరిగిందని, ఈ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అయితే కాలనీ వాసులు కచ్చితం తమ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవడంతో పాటు పచ్చదనం పెంపొందేలా ప్రతి కుటుంబం భాద్యతతో పనిచేసి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఈ సందర్భంగా కాలనీ వాసులకు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా క్లాప్ మిత్రులతో కలసి మంత్రి, జిల్లా కలెక్టర్, అధికారులు ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, ఎస్సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, సర్పంచ్ మమత, మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవి: ఎమ్మెల్యే ఏలూరి, కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

పర్చూరు, మేజర్‌న్యూస్: పారిశుద్ధ కార్మికుల సేవలు అమూల్యమని పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఉదయం పర్చూరు మండల కేంద్రం ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌తో కలసి ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించి స్వచ్ఛంద్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికుల కు సన్మానంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు చాలా విలువైనవని ప్రజలు వారికి సహకరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పారిశుద్ధ్య కార్మికులను సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. మీరు పని చేసే సమయంలో ప్రభుత్వం అందజేసిన షర్ట్, హెల్మెట్ తప్పనిసరిగా వాడుకోవాలని చూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అదేశాల మేరకు పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్ద పెద్ద స్టార్లు సినిమా నటులు, క్రికెట్ స్టార్స్‌తో జరిగే ఒక సరదాగా మాట్లాడే కాఫీ విత్ కారణమని హిందీలో బాంబేలో ఢిల్లీలో చేస్తారని, అలాంటిది మన ఊర్లో చేసుకోవడం వినూత్న ఆలోచన ఎమ్మెల్యే, మన పంచాయతీ అధికారులదని, చాలా సంతోషంగా ఉందని, మీకు తోడుగా మేము ఉన్నామని తెలియజేసేదే ఈ సన్మాన కార్యక్రమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా శాలువలతో సన్మానించారు. కార్మికులకు వివిధ పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు,ఆర్డీఓ పి.గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పర్చూరు నియోజకవర్గ అభివృద్ధి

**స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్రలో ఎమ్మెల్యే సాంబశివరావు, కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

పర్చూరు, మేజర్‌న్యూస్: జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి పర్చూరు నియోజకవర్గాని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఉదయం పర్చూరు మండల కేంద్రం నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌తో కలసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3 వ శనివారం నిర్వహించే స్వచ్ఛంద్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి పర్చూరు నియోజకవర్గాని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలన్నారు. పర్చూరు నియోజకవర్గంలో స్వచ్ఛంద్ర,స్వర్ణంద్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమం స్ఫూర్తితో అధికారులు ప్రజా ప్రతినిధులు పని చేయాలన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మొట్టమొదటి పర్యటన మన పర్చూరు నియోజకవర్గానికి కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ రావడం శుభపరిణామని, సంతోషకరంగా ఉందన్నారు. కలెక్టర్‌కు నియోజవర్గానికి సంబంధించి ఇక్కడ ఉన్న పరిస్థితులు ఇవన్నీ కూడా వారికి వివరించే అవకాశం మనకు దొరికిందన్నారు. ఇంకా మనకేమి భయం లేదు మన సమస్యల్ని సమర్థవంతంగా మంచి నైపుణ్యంతో వారు పరిష్కరిస్తారని నమ్మకం ఉందన్నారు. ముఖ్యమంత్రి కూడా వారిని ప్రత్యేక శ్రద్ధతో బాపట్ల జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకోవాలని బాధ్యతలు అప్పజెప్పారని, ఒక మంచి వ్యక్తి మన ప్రాంతానికి అధికారిగా రావడం మనందరికీ ఒక అవకాశమని, మన శాశ్వతంగా





ఉండే సమస్యలను పరిష్కారం చేసుకునే అవకాశం మనకి దొరికిందన్నారు. కలెక్టర్‌గా బాపట్ల జిల్లాలో అత్యంత సమర్థవంతంగా పనిచేసే మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలన్నారు. కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ గ్రీన్ ఆంధ్రప్రదేశ్ అనే ఒక థీమ్‌తో పర్చూరు నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, శనివారం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర లో భాగంగా మొక్కలు నాటి, పరిశుభ్రత పై నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇళ్ల వద్ద, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వీదులో, రోడ్లు కు ఇరువైపులా మొక్కలు నాటాలని మొక్కకు మొక్కకు మధ్యలో గ్యాప్ ఉండేలా చూడాలన్నారు. బాపట్ల జిల్లాలో బాపట్ల, చీరాల ఈ రెండు ప్రాంతాలలో ఒక అహ్లాదకరమైన ప్లాంటేషన్ జరగాలన్నారు. అక్టోబర్, డిసెంబర్ మధ్యలో రోడ్లకు ఇరువైపుల పసుపు రంగు లేదా ఎరుపురంగు పూలమొక్కలు నాటితే అహ్లాదకకరంగా ఉంటుందన్నారు. అంతకుముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు స్వచ్ఛందర స్వర్ణాంధ్రలో భాగంగా స్థానిక ఎమ్మెల్యేతో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటి కళాశాల నుంచి జడ్పీ హైస్కూల్ వరకు పాఠశాల కళాశాల విద్యార్థులు, జిల్లా అధికారులు నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ రాజీవ్ సర్కిల్ చేరుకున్న అనంతరం మానవహారం నిర్వహించి అందరితో పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్ రావు,ఆర్డీఓ గ్లోరియా, వ్యవసాయ శాఖ అధికారిని అన్నపూర్ణ వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాఠశాలల కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


జన్మదిన శుభాకాంక్షలు
మాకు అన్ని విధాల
సహాయ సహకారాలు
అందిస్తూ
సంతనూతలపాడు
నియోజకవర్గ
అభివృద్ధి పథంలో నడిపిస్తున్న
మా డైనమిక్ శాసనసభ్యులు
శ్రీ బి.ఎన్. విజయ్‌కుమార్ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
పోతినేని శ్రీనివాసరావు (PSR)
మాజీ మండల తెలుగుయువత అధ్యక్షులు
పెద్దకొత్తపల్లి, మద్దిపాడు (మం)
శ్రీ బి.యన్.విజయ్‌కుమార్ గారు
శాసనసభ్యులు,
సంతనూతలపాడు

# పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా

**26 మందికి రూ 20 లక్షల 38 వేలు సిఎం రిలీఫ్ మంజూరు - లబ్ధిదారులకు నగదు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం ఆర్థికంగా పెద్ద పీట వేస్తుందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు నియోజకవర్గ పరిధిలో 26 మందికి రూ 20 లక్షల 38వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు. శనివారం టిడిపి పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు నగదు చెక్కులను ఎమ్మెల్యే దామచర్ల పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ వెంకట్రావు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



## గ్రీన్ ఆంధ్రప్రదేశ్ మనందరి ధ్యేయం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ :మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేళ్ల రవికుమార్ కండ్లగుంట గ్రామంలో స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్ క్రింద వైద్య శిబిరం, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ మాసోత్సవంలో భాగంగా పౌష్టికాహార ప్రదర్శనలను పర్యవేక్షించారు. పారిశుధ్య కార్మికులకు, మహిళలకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భం వివిధ ప్రాంతాలలో మొక్కలు నాటారు. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సచివాలయం సిబ్బంది సూపర్వైజర్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఏపీఓ రవిబాబు ఎంఆర్సి అంజయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్‌తో పాటు సర్పంచ్ గ్రామ నాయకులు కార్యదర్శి రంగారెడ్డి, సచివాలయ సిబ్బంది ఏపీఓ రవిబాబు, టెక్నికల్ అసిస్టెంట్ బాలకోటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ హెడ్మాస్టర్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిడిఎమ్ఏఐ నేషనల్ జాయింట్ సెక్రెటరీగా రామచంద్రారెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన బల్క్ డ్రగ్ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బిడిఎమ్ఏఐ) నేషనల్ జాయింట్ సెక్రెటరీగా ఎస్ఆర్సి లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ అసోసియేషన్ 34వ జనరల్ బాడీ సమావేశం హైదరాబాద్‌లోని గ్రాండ్ కాకతీయ హోటల్ జరిగింది. ఈ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి బిడిఎమ్ఏఐ ప్రతినిధులు హాజరు కావడం విశేషం. అలాగే ఫార్మా రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై బల్క్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు, కేంద్ర మంత్రి, ప్రధానిని కూడా స్వయంగా కలసి వివరించడం జరుగుతుందని బల్క్ డ్రగ్ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు.

## ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో 'స్వర్ణ ఆంధ్రా -స్వచ్ఛ ఆంధ్ర'




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో 'స్వర్ణ ఆంధ్రా – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంను విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ప్రో. నిర్మల మని ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయం, ఉప కులపత, విశ్వవిద్యాలయ రీజిస్ట్రార్‌ల ఆదేశాల మేరకు ఘనంగా శనివారం విశ్వవిద్యాలయం లో చేతులు శుభ్రపరుచుకొనుట, మరియు చెట్లు నాటే కార్యక్రమం చేశారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, విశ్వవిద్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమంలో మేలు ప్రజలకు విద్యార్థిని, విద్యార్థులకు జరుగుతుందని పేర్కున్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం నుండి శ్రీనివాస్, మరియు అశ్వత్ నారాయణ, వెంకట్, సాయి, ప్రసాద్ అధ్యాపకేతర సిబ్బంది డా. ఎం. ప్రసన్న కుమార్, ఏడుకొండలు, కాశీ పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నిర్మూలన పై అవగాహన



పంగులూరు, మేజర్ న్యూస్: ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని దాని పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పంగులూరు పిహెచ్సి డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ విజయశ్రీ అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని ఎమ్మెస్సార్ అండ్ బి ఎన్ ఎం జూనియర్ కళాశాల లో ఎయిడ్స్ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తల గురించి, విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం ఉషా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మేకల సీతారామిరెడ్డి, ఆశ వర్కర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# కమిషనర్ పనితీరు భేష్

**ఒంగోలు నగర కమిషనర్ వెంకటేశ్వరరావును అభినందించిన సిఎం చంద్రబాబు నాయుడు**

**6.4 టన్నుల చెత్త సేకరణ, రీసైక్లింగ్‌లో రాష్ట్రంలోనే ఒంగోలు కార్పొరేషన్ ప్రథమం**

**సిఎం చంద్రబాబు చేతుల మీదగా ప్రశంసాపత్రం, జ్ఞాపక ప్రదానం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు కార్పొరేషన్ అరుదైన రికార్డును సృష్టించింది. నగర కమిషనర్ కె. వెంకటేశ్వరరావు సారథ్యంలో ఒంగోలు నగరంలో సుమారు 6.4 టన్నుల చెత్తను సేకరణలోనూ, వాటిని రీసైక్లింగ్ లోనూ రాష్ట్రంలో ఒంగోలు ప్రథమంగా నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీల్లో ఒంగోలు టాప్‌లో నిలవడంతో కమిషనర్ పని తీరును ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. శనివారం మాచర్లలో జరిగిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపికను ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కె. వెంకటేశ్వరరావుకి అందచేశారు. కమిషనర్ పని తీరును ముఖ్యమంత్రి మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, పురపాలక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సురేష్ కుమార్, విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణ దేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు బ్రహ్మానందరెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, పల్నాడు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# నూతన కలెక్టర్ రాజాబాబును కలిసిన ప్రకాశం జర్నలిస్టులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజా బాబును పలువురు సీనియర్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్లో శనివారం కలిసిన జర్నలిస్టులు కలెక్టరును సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జిల్లాకు జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, గుండ్లకమ్మ ప్రాజెక్ట్ కాల్వ పనులు పూర్తి చేయాలని కోరారు. పరిశ్రమల స్థాపనతో పాటు పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని సూచించారు. పాకలబీచ్, కొత్తపట్నం బీచ్, మాలకొండ దేవాలయం, భైరవకోన ఆలయం వద్ద మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఎయిర్పోర్ట్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరారు. స్పందించిన కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు సందర్శించానని, అవసరమైన ఆర్అర్ ప్యాకేజ్, పెండింగ్ నిర్మాణ పనులపై ప్రభుత్వానికి నివేదికలు పంపామన్నారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై అధికారులతో సమీక్షిస్తానని, ప్రధాన జలశయాల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడతామన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకు అందుబాటులో ఉంటానని, సమస్యలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో సూర్య దినపత్రిక బ్రాంచ్ మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావు, ప్రజాశక్తి బ్యూరో ఇన్చార్జి ఎస్.వి. బ్రహ్మం, టివి5 స్టాఫ్ రిపోర్టర్ జనార్ధన్, టివి 9 స్టాఫ్ రిపోర్టర్ ఫైరోజ్ బేగ్, 10 టివి స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ఐన్యూస్ స్టాఫర్ సుధాకర్, పి9 టివి ఏమి పి.కిరణ్, సీనియర్ జర్నలిస్టులు రవికిరణ్, ఎల్.రాజు, వి.కోటయ్య, దాసరి సునీల్, రాజశేఖర్, మీడియా కెమెరామేన్ అసోసియేషన్ అధ్యక్షులు వి.నాగేశ్వరరావు, ఆంధ్రప్రభ ఫోటో గ్రాఫర్ ఏ.రాజశేఖర్ పాల్గొన్నారు.

## నిడమనూరులో 'స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత'



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛతా హీ సేవా, రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు స్వర్ణంధ్ర–స్వచ్ఛంధ్ర, స్వచ్ఛ దినోత్సవం కార్యక్రమాన్ని, కె.ఆర్.ఆర్.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హెచ్–నిడమానూరు నందు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేళ్ళ. రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వచ్ఛత, చెట్ల పెంపకం, ఆరోగ్యం, సంపదకున్న విశిష్టత గురించి విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ప్లాస్టిక్ వ్యర్థలు, జంక్ ఫుడ్ తో వచ్చే ఆరోగ్య సమస్యలు వివరించి, భవిష్యత్ భారతం నేటి బాలలది సమరక్షిద్దాం, సురక్షిత అవని వారికి దక్కేలా పాటుపడద మన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా ఎంఈఓ –1, రవి, ఎంఈఓ –2 రమణయ్య పాల్గొన్నారు. హెడ్ మాస్టర్ – ఎల్. శ్రీనివాసరావు అధ్యక్షతన సదస్సు, విద్యార్థులతో గ్రామంలో భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించి, స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మొక్కలు నాటడం జరిగింది. స్వచ్ఛత– పచ్చదనం గురించి విద్యార్థులు నినాదాలు పలికారు.



ఒంగోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మత్స్యకార భరోసా పథకం క్రింద నియోజకవర్గంలోని 30 మంది లబ్ధిదారులకు రూ 10,35,000లు విలువ గల ట్రాన్స్ ఫౌండర్స్‌ను పంపిణీ చేసిన ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా అడుగులు వేయాలి: ఎమ్మెల్యే

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం కొత్తపేట గ్రామం జిల్లా పరిషత్ ఇంజనీరింగ్ కార్యాలయం ప్రాంగణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కొత్తపేట పంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమంలో



ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటి, ప్రతిజ్ఞ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా ముందుస్తు జాగ్రత్త చర్యలో భాగంగా వ్యాధుల గురించి, దోమల గురించి అవగాహన కల్పిస్తూ, రోజు వారి తాగే నీళ్లు కాచి చల్లార్చిన నీళ్లు తాగాలని చెప్పారు. పరిసరాల పరిశుభ్రత, హ్యాండ్ వాష్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, వివిధ శాఖల అధికారులు, సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్ స్థాయి అర్హత సాధించిన నరేష్ రెడ్డి స్కూల్

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల స్థాయిలో అండర్ 17 మరియు 14 లెవెల్లో నిర్వహించిన ఆటల పోటీలలో స్థానిక నరేష్ రెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన విద్యార్థులు డివిజన్ స్థాయికి అర్హత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. వి. రామకృష్ణారెడ్డి తెలియజేశారు. ఈ పోటీలలో అండర్ 17 లో ఏ విష్ణువర్ధన్ అనే విద్యార్థి 800 మీటర్స్ ఫస్ట్ ప్రైస్ సాధించి 100 మీటర్స్ 1500 మీటర్స్ లో సెకండ్ ప్రైజ్ సాధించారని, అండర్ 14లో మోక్షిత 100 మీటర్స్ మరియు 200 మీటర్స్ లో ఫస్ట్ ప్రైజ్ సాధించారని, ప్రణవి 400 మీటర్స్ లో ఫస్ట్ ప్రైజ్ సాధించగా, డివి యశ్విత 1500 మీటర్స్ లో సెకండ్ ప్రైజ్ సాధించి, మిగిలిన ఆటల పోటీల్లో తమ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు ఆల్ రౌండ్ ప్రతిభను సాధించి, డివిజన్ స్థాయి ఆటల పోటీలకు అర్హత సాధించినందుకు పాఠశాల తరఫున విద్యార్థులను అభినందించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎం.ఎస్.ఎం.ఇ హెకదాన్‌లో విద్యార్థుల ప్రతిభ

వేటపాలెం, మేజర్‌న్యూస్: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి నందు చదువుతున్న విద్యార్థులు ఎం.ఎస్.ఎం.ఇ ఐడియా హెకదాన్‌లో ఇన్నోవేటివ్ ఐడియా బహుమతులను సాధించినట్లు కళాశాల సెక్రటరి శ్రీ వనమా రామకృష్ణా రావు మరియు కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు బి.టెక్ చివరి సంవత్సరం చదువుతున్న సి.ఎస్.ఇ బ్రాంచి విద్యార్థులు కె.వెంకట లక్ష్మి సాహితి, కె.కావ్య, ఎం.నందిని కుమారి, పి. సల్మా, ఇ.సి.ఇ బ్రాం చికి చెందిన కె.లోహిత టీం, బి.టెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న సి.ఎస్.ఇ బ్రాంచి విద్యార్థులు జి.దీప్తి, సిహెచ్ యామిని, జి.వి. సాయి ప్రేమ్ గణేష్, ఎ.బి.వి. ఎస్. ప్రవీణ్ రెడ్డి. జి.శశిధర్‌ల టీం అవార్డులము సాధించి నట్లు సి.ఎస్.ఇ విభాగాధిపతి డా పి.హరిణి తెలిపారు. ఈ సందర్భముగా అవార్డు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ కే.జగదీష్ బాబు, డా సి.సుబ్బారావు, డైరక్టర్ (ఆర్. అండ్,.డి, అక్రిడిటేషన్స్ ) ఆర్,వి. రమణమూర్తి మేనేజర్ (అడ్మినిస్ట్రేటివ్), వివిధ విభాగాదిపతులు, అధ్యా పకులు, విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## బల్క్ డ్రగ్ ఉత్పత్తిదారుల అధ్యక్షుడిగా రామేశ్వరరావు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారతఔషధ ఉత్పత్తిదారుల సంఘం (బిడీఎంఏఐ) జాతీయ అధ్యక్షుడుగా ప్రముఖ పారిశ్రామికవేత్త, రక్షిత ఫార్మసీ అధినేత చందనరామేశ్వరరావు ఎంపిక య్యారు. ఔషధరంగంలో గత 35సంవత్సరాల అనుభవంతో భారతదేశ ఔషధపరిశ్రమ అభివృద్ధికి విశేషకృషి కీలకపాత్ర పోషించి వివిధ రకాల ఔషధ ఉత్పత్తులను తయారుచేసి విదేశాలకు ఎగుమతిచేసి భారతదేశ ప్రతిష్ఠను ఔషధరంగంలో ప్రపంచానికి చాటిచెప్పిన రామేశ్వరరావును బల్క్ డ్రగ్ జాతీయ అధ్యక్షుడుగా ఎంపికయ్యారు. బల్క్ డ్రగ్ నాణ్యతతో సరసమైన ధర భద్రతను నిర్ధారిస్తూ దేశాన్ని ఫార్మసీ హబ్ గా తీర్చిదిద్దడంలో రామేశ్వరరావు కృషి అభినందనీయం. అదేవిధంగా మండలంలో కదిరిబాబురావు విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శిగా భాధ్యతలు నిర్వహిస్తూ విద్యాసంస్థల అభివృద్ధికి సలహాలు సూచనలు అందించి విశేషసేవలు అందిస్తున్నారు. భారతదేశ బల్క్ డ్రగ్ ఉత్పత్తిదారుల సంఘం జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికైన చందన రామేశ్వరరావుకు కదిరిబాబురావు విద్యాసంస్థల వ్యవస్థాపకులు,మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు, చైర్మన్ కె.వి.ప్రకాశరావు, సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్ధసారధి, కోశాధికారి కదిరిబాలకృష్ణ, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపకులు, అభిమానులు అభినందనలు తెలిపారు.

## నేడు కాలబైరవ స్వామి ఆలయంలో భాద్రపద బహుళ అమావాస్య పూజలు



జరుగుమల్లి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కే బిట్టగుంట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్న కాలభైరవ స్వామి దేవస్థానం లో ఈనెల 21వ తేదీన భాద్రపద బహుళ అమావాస్య ఆదివారం కాలభైరవ స్వామి ఆలయంలో అభిషే కంతో పాటు విశేష పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి బి.ఆంజనేయులు తెలిపారు.

## మహిళల ఆరోగ్యమే కుటుంబానికి రక్ష: గొట్టిపాటి లక్ష్మి



దొనకొండ, మేజర్‌న్యూస్: ఆడ బిడ్డల ఆరోగ్యం కోసమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందనీ దర్శి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. శనివారం దొనకొండ ప్రభుత్వ వైద్యశాల లోస్వస్త్ నారీ- సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల అభివృద్ధి ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని భావించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు స్వస్త్ నారీ -సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో పేదల అభ్యున్నతి మహిళల ఆరోగ్యంపై ప్రధానమంత్రి మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా ప్రభుత్వ వైద్యశాలలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల డాక్టర్స్ చంద్రమౌళి ప్రశాంత్ కుమార్, సిబ్బంది దొనకొండ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, మన్నెం గాలయ్య, దుగ్గెంపూడి చెంచయ్య, పోతిపోగు చెన్నయ్య, మల్లికార్జున శర్మ, రామలింగయ్య, సురేష్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం పదిలం

దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని దోర్నాల మెయిన్ స్కూల్లో పోషకాహార మాసోత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో శనివారం అవగాహన కార్యక్రమం సిడిపిఓ ఏ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ బి మస్తాన్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ తల్లులకు పోషకాహారం ప్రాముఖ్యత, గర్భిణులు, శిశువులు, చిన్నారులు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు మాసోత్సవాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఏ లక్ష్మీబాయి పాల్గొని మాట్లాడుతూ పుట్టిన పిల్లలందరికీ ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఆధార్ కార్డు ఉంటేనే ప్రభుత్వం ఫలాలు అందుతాయని తెలిపారు. గర్భిణులు,బాలింతలు, చిన్నారులు క్రమం తప్పకుండా గుడ్లు,పాలు, పప్పులు,ఆకు కూరలు, పండ్లు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఎ.అంజమ్మ అంగన్వాడి కార్యకర్తలు వెంకటరత్నం వెంకటరత్నం, డి బిబీ అంగన్వాడి వర్కర్ పి.అమలాదేవి ఆశ వర్కర్లు గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అక్కినేని నాగేశ్వరావు జయంతి

మార్టూరు, మేజర్‌న్యూస్: నటసామ్రాట్ పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు 102వ జయంతి సందర్భంగా అక్కినేని అభిమాని నాగభైరు వారిపాలెం వాస్తవ్యులు గుంటూరు నివాసులు చిన్నం చలమయ్య స్థానిక అమ్మ ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానము జరిపించారు. ప్రతి సంవత్సరము అక్కినేని జన్మదినం సందర్భంగా అన్నదానం జరిపిస్తున్న చలమయ్యకు ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## పెద్దాయన బాటలోనే నడుస్తా: దారపనేని చంద్రశేఖర్



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మహానేత పేదల పాలిటి పెన్నిధి మకుటం లేని మహారాజు నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అయిన మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు 87వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఇరిగినేని సేవలను స్మరించుకుం టూ కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శనివారం ఇరిగినేని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ కనిగిరి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక నాయకుడు ఇరిగినెని తిరుపతి నాయుడు అని ఆయన నీతి, నిజాయితీ, నిబద్ధత తరతరాలకు స్ఫూర్తి అన్నారు. ఇరిగినేని బాటలో నడవడం మాకెప్పుడూ గౌరవకరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాలకొండయ్య, నూతంగి నారాయణ, నూతంగి నరసింహారావు, గుర్రం రామసుబ్బారావు, చెనికల చిన్న మాలకొండయ్య, నాగేశ్వరరావు, గోగుల వెంకటేశ్వర్లు, బొడ్డు సుధాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు ఉచిత వైద్య శిబిరం

పిట్టలవాని పాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని జీఎన్‌పాలెం గ్రామంలో శనివారం రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా పశు సంవర్ధక శాఖ, పసుగణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో పశువులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక సహాయ సంచాలకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, గాలి కుంటు టీకాలు వేయటం జరిగింది అన్నారు. అంతే కాకుండా రైతులకు శాస్త్రీయ పరమైన మెళకువ లు తెలిపారు. ప్రభుత్వం నుండి రైతులకు వచ్చే పథకాలు కూడా తెలియజేసారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డ్ లబ్దిదారులు అయిన రైతులకు అందించటం జరుగుతుంది అన్నారు. ఎన్ ఎల్ ఎం(నేషనల్ లైవ్ స్టాక్ మిషన్)పథకం క్రింద50 శాతం సబ్సిడీ తో వివిధ పథకాలు ఉన్నాయి అన్నారు. డి ఎల్ డి ఏ చేబ్రోలు ఇంచార్జి ఈ ఓ చలపతి రావు మాట్లాడుతు రైతులు లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించుకోవాలి అని అన్నారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ దబ్బకూటి మాధవరావు పిట్టలవాని పాలెం పశువైద్య అధికారిని జి. శివకుమారి, కె.తిరుమల తేజ, అన్సారీ, ఎం. వనజ లక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

కర్లపాలెం, మేజర్ న్యూస్. పొగాకు మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల ఎన్నో దుష్ప్రభావాలు కలుగుతాయని ప్రధానోపాధ్యాయులు సుగుణమణి అన్నారు. కర్లపాలెం మండలం యాజలి హైస్కూల్ లో మాదక ద్రవ్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్ నుంచి యాజలి సెంటర్ వరకు మత్తు పదార్థాలు, పొగాకు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులు నినాదాలు చేశారు. మనవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జన్మదిన శుభాకాంక్షలు
సంతనూతలపాడు నియోజకవర్గ అభివృద్ధికి
అహర్నిశలు శ్రమిస్తున్న నిత్య శ్రామికులు,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి
మా డైనమిక్ శాసనసభ్యులు
శ్రీ బి.ఎన్. విజయ్‌కుమార్ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ బి.యన్.విజయ్‌కుమార్ గారు
శాసనసభ్యులు,
సంతనూతలపాడు
మండవ జయంత్‌బాబు
సంతనూతలపాడు కో-ఆర్డినేటర్

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

- ప్రమాదంలో తండ్రి, పెద్ద కుమార్తె మృతి
- భార్య, చిన్న కుమార్తెకు తీవ్ర గాయాలు





రేపల్లె, మేజర్‌న్యూస్: అతివేగం, చిన్నపాటి నిర్లక్ష్యం ఓ కుటుంబాన్ని బలి తీసుకుంది. పట్టణ సమీపంలోని 216 ఏ జాతీయ రహదారిపై మోటార్ సైకిల్ పై కుటుంబంతో వెళుతున్న నాగసాయి బైక్ అదుపుతప్పి ముందు వెళుతున్న ట్రైర్ బండిని ఢీకొట్టడంతో పెను ప్రమాదం సంభవించింది. సేకరించిన వివరాల మేరకు రేపల్లె పురపాలక సంఘంలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్న చొక్కాకుల నాగసాయి (29) తన భార్య రాజేశ్వరి, ఇద్దరు చిన్నారులతో కలిసి మోటార్ సైకిల్‌పై విజయవాడ దగ్గర ఉన్న మైలవరం అత్తగారి ఇంటికి బయలుదేరారు. మోటార్ సైకిల్ ట్యాంక్ పై లగేజ్ బ్యాగ్ పెట్టుకొని, ఆ బ్యాగ్ పై ఒక పాప, వెనుక భార్య మరో పాప కూర్చొని వేగంగా వెళుతున్నారు. వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి పై ముందు వెళుతున్న ట్రైర్ బండిని తప్పించే క్రమంలో ట్యాంక్ పై ఉన్న బ్యాగ్ హ్యాండిల్ కి పట్టడంతో బలంగా ట్రైరు బండని ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో నాగ సాయి అక్కడికక్కడే మృతి చెందగా, అతని కుమార్తె చుక్కాకుల పల్లవి (3) కూడా మృతి చెందింది. భార్య రాజేశ్వరికి తీవ్రంగా గాయాలు అవ్వడంతో రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ దంపతుల మరో కుమార్తె వేదశ్రీ (01) అపస్మారక స్థితికి చేరుకోవడంతో పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అప్పటివరకు కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి తిరిగిన దంపతులకు ఆకస్మిక ప్రమాదం సంభవించడంతో పట్టణంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు స్నేహితుడు బంధువుల అర్తనాదాలతో ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణం హృదయవిదారకంగా మారింది. అత్తవారింటికి బయలుదేరిన కుటుంబాన్ని విధి ఇలా మోసం చేసిందని, కుటుంబాన్ని కల్లోలం ముంచిందని మృతదేహాలను చూసిన కుటుంబ సభ్యులు తల్లడిల్లి పోతున్నారు. చనిపోయిన నాగ సాయి, అతని కుమార్తె పల్లవి మృతదేహాలను రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభించిన బి.ఆర్.కె

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఆరోగ్యంగా ఉన్నా మహిళలు తన కుటుంబాలు ఆరోగ్య ఊపు రేఖలు మార్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన స్వస్తి నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము స్త్రీలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ తెలిపారు. శనివారం నిజాంపట్నం పంచాయతీ గోకర్ణ మఠం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బొమ్మిడి రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు మరియు పిల్లలు బలహీనంగా ఉంటే తమ సమీపంలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లేక సామాజిక ఆరోగ్య కేంద్రం లేదా అంగన్వాడీ కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా 270 మంచి రోగులను వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. అయితే ఆ గ్రామానికి చెందిన పులుగు సాంబశివరెడ్డి గ్రామానికి వచ్చిన వైద్య బృందాన్ని కి కావాల్సిన అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పరివేక్షించారు. అయితే ఆ గ్రామానికి శనివారం రోజుఅంతా కరెంటు లేకపోవడంతో వైద్య పరీక్షలకు వచ్చిన స్త్రీలు, చిన్నపిల్లలు, వైద్య బృందం ఇబ్బందులకు గురి అయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరకా ముసలయ్య, నరసింహ మూర్తి నాయుడు, కన్నానాగరాజు, నరసింహారావు, పులుగు సాంబశివరెడ్డి,అంగన్వాడి మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులకు ఎమ్మెల్యే వేగేశన క్షమాపణ చెప్పాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని మెడికల్ కళాశాలను సందర్శించిన వైసీపీ నాయకులను ఉద్దేశించి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పనిలేని మంగలోడు అదేదో పీకినట్టు అంటూ వ్యంగ్యంగా మాట్లాడటం నాయి బ్రాహ్మణులను అవమానించటమేనని తక్షణమే ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆంధ్రప్రదేశ్ క్షవుర వృత్తిదారుల సంఘం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు యడ్లపల్లి కిషోర్ బాబు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒక బాధ్యత గల ప్రజా ప్రతినిధిగా ఉండి ఒక కులవృత్తిని కించపరిచి మాట్లాడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు వారి వారి పార్టీల గురించి విమర్శించుకోవాలి కానీ ఒక కులాన్ని బహిరంగంగా విమర్శించడం తగదు అన్నారు. సమాజంలో ప్రతి కుటుంబంలో శుభ ఆశుభ కార్యాలలో నాయి బ్రాహ్మణుల ప్రాధాన్యత తెలిసి కూడా చులకనగా మాట్లాడడం మా మనోభావాలను దెబ్బతీయటమేనని కిషోర్ ఆ వేదన వ్యక్తం చేశారు.

## మన పరిసరాలను మనమే శుభ్రం చేసుకోవాలి



పిట్టలవానిపాలెం, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర – స్వచ్ఛ దివస్‌లో భాగంగా శనివారం మండలంలోని చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాలపై చందోలు పోలీస్ స్టేషన్ ఎస్సై శివకుమార్ సిబ్బందితో కలిసి శ్రమదానం నిర్వహించారు. స్టేషన్ పరిధిలో మొక్కలు నాటి చెత్తాచెదారాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ, పని చేసే ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడం సిబ్బంది ఆరోగ్యానికి మేలు చేస్తుందని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రజల్లో శుభ్రత పై అవగాహన పెంచే ఉద్దేశంతో వ్యర్థాలు తొలగించి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా తీసుకుని, ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఎస్సై శివకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘనంగా సన్మానం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న దోర్నాల హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ సెప్టెంబర్ 5న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మండ్ల శ్రీనివాసులుని రామచంద్ర కోట క్లస్టర్ నందు కాంప్లెక్స్ చైర్మన్ మొహంతు నాయక్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ నోడల్ ఆఫీసర్ పేరయ్య , సెక్రటరీ, ఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పరిశుభ్రత పాటిద్దాం పరిసరాలు కాపాడుకుందాం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: గ్రామాలలో ప్రత్యేకంగా కుటుంబ ఆరోగ్యం అభివృద్ధికి సోపానం అని ప్రతి మహిళా గుర్తుంచుకుని నిత్య జీవితంలో ముందుకు సాగాలని మన్నేపల్లి సొసైటీ అధ్యక్షుడు గొంది రమణారెడ్డి పిలుపు ఇచ్చారు. శనివారం మండలంలోని మన్నేపల్లి పంచాయతీలో తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య సంరక్షణ అవగాహన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న గొంది రమణారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా అందుబాటులో ఉండే ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం (విహెచ్‌సి)ల వైద్య సిబ్బంది సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు., ఆరోగ్య భద్రత, సంరక్షణ పై డా.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో ప్రజలు ఎవరు ఆందోళన చెందనవసరం లేదని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (విహెచ్‌సి)ల ద్వారా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలని జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.



## ఏఐపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 9 10 చదువుతున్న విద్యార్థులకు ఒకేషనల్ ట్రైనర్ యరగొర్ల అంజిబాబ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ పై విద్యార్థులకు 10 గంటలు కోర్సుపై అవగాహన కల్పించి వారందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో కంప్యూటర్ పైన చాట్ జిపి మరియు ఏఐ రంగాలపై ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని భవిష్యత్తులో వాటి మీద ఆధారపడి ఉంటుందని కావున ప్రతి విద్యార్థి ఈ కోర్సులు నేర్చుకొని ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైఎస్ఆర్ కె.ప్రసాద్, ఒకెషనల్ ట్రైనర్స్ అంజిబాబు, డేవిడ్‌లు పాల్గొన్నారు.

## స్వస్త్ నారి సశక్తి పరివార్‌లో వైద్య పరీక్షలు



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొమరోలు గ్రామపంచాయతీ లోని తాతిరెడ్డి పల్లె గ్రామంలో శనివారం స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా కొమరోలు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 144 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక హెచ్ ఇ ఓ ఆవులయ్య అధ్యక్షత వహించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని తెలియజేశారు. కార్యక్రమం ద్వారా ప్రభుత్వం మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించే ఉద్దేశంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కావున మహిళలందరూ ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ మందులను వాడి ఆరోగ్యవంతంగా ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో చిన్నారులకు, పెద్దలకు హిమోగ్లోబిన్ టెస్ట్, డయాబెటిస్, సర్వికల్, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, సికిల్ సెల్ స్క్రీనింగ్, టీవీ స్క్రీనింగ్, సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసరమైన చర్యలకు సిఫారసు చేయడం జరిగింది. అనంతరం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కెజిబివికి సౌండ్ బాక్స్ అందజేసిన మితికేల



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయానికి మండలంలోని ఒబ్బిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన డిజిపేట ఎంపిటిసి, జిల్లా వైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు మితికేల ప్రభావతి గురవయ్య కుమారుడు ప్రముఖ పారిశ్రామికవేత్త, గ్లోబల్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మితికేల వరుణ్ కుమార్ అధ్వర్యంలో సుమారు 25వేల రూపాయలు విలువగల సౌండ్ బాక్స్ అందజేశారు. శని వారం కెజిబివి ఆవరణలో జరిగిన కార్యక్రమ ంలో ప్రిన్సిపాల్ షేక్ రేష్మకు మితికేల గురవ య్య, వరుణ్ కుమార్ అందజేసి విద్యాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈసందర్భంగా పలు వురు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన మండలంలోని కెజిబివి విద్యార్థినులకు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహణ అవగాహన కలిగించేందుకు దాతలు మితికేల గురవయ్య, వరుణ్ కుమార్ సౌండ్ బాక్స్ అందజేయడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా కెజిబివి విద్యార్థినులకు క్రీడల్లో ఉపయోగపడే విధంగా స్పోర్ట్స్ డ్రస్ కావాలని తెలుపగా ప్రముఖ నాయకులు, ఉప్పలపాడు ఉపసర్పంచ్ మేకల బాలు 40మంది విద్యార్థినులకు డ్రెస్సులు అందజేస్తానని తెలిపారు. ఈసందర్భం గా దాతలు మితికేల గురవయ్య, వరుణ్ కుమార్‌లకు కెజిబివి తరపున సన్మానించి అభినందన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, మితికేల గురవయ్య, మేకల చినతిరపతయ్య యాదవ్(బాలు), మితికేల వరుణ్ కుమార్,డాక్టర్ షేక్ గౌస్ బాషా, పి.వెంగళరావు, కెజిబివి సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్క ఇంటి ఆవరణలో ఉంటే ఆక్సిజన్ ఉన్నట్లే



రేపల్లె, మేజర్‌న్యూస్: పచ్చని మొక్కలు మన ఇంటి ఆవరణలో ఉంటే మనకు ఉచితంగా ఆక్సిజన్ అందినట్లేనని ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ పృథ్వీ గణేష్ అన్నారు. శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ పృథ్వీ మాట్లాడుతూ ప్రకృతికి హరితం అందం ఆనందం పచ్చని వనం అని అన్నారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఇంటి ఆవరణలో మొక్కలు ఆరోగ్యానికి మెట్లు

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో మొక్కలు నాటడం వల్ల తమ ఆరోగ్యాలను ఆనందంగా కాపాడుకోవచ్చు అని ఏ బి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సి రవిచంద్ర కుమార్ సూచించారు. శనివారం స్థానిక శ్రీ ఏ. బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నాడు మొక్కలు నాటే కార్యక్రమంను హరితాంధ్ర అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ తమ ఇంటి వద్ద ఒక మొక్కను నాటవలసిందిగా కోరారు. తదుపరి స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కోఆర్డినేటర్ డా. ఎమ్ దాసు మాట్లాడుతూ హరితగ్రామాల వలన ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని దానికి విద్యార్థులు తోడ్పడాలని పేర్కొన్నారు. తదుపరి ఎన్ సి సి ఆఫీసర్ కె బాలాగురవయ్య మాట్లాడుతూ విద్యార్థులు తాము చదువుకుంటున్న కళాశాలలో కూడా సంవత్సరానికి ఒక మొక్క తప్పనిసరిగా నాటాలని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డా. ఎమ్ బుజ్జి బాబు పర్యావరణ పరిరక్షణా బాధ్యత మీదేనని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ కార్యాలయానికి వాటర్ కూలర్ బహుకరణ

పర్చూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్, పర్చూరు ఆధ్వర్యంలో శనివారం మండల రెవెన్యూ కార్యాలయానికి వాటర్ కూలర్ బహుకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దాత వెలనాటి వెంకట్రాం ఆర్థిక సహకారంతో తహసీల్దార్ బ్రహ్మయ్య సమక్షంలో కూలర్ ను ఏర్పాటు చేశారు. అనంతరం అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ మాట్లాడుతూ దాతల సహకారంతో రోటరీ క్లబ్ నిరంతరం ప్రజాసేవలో ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏజి నాగభైరు శ్రీనివాసరావు, కొల్లా సుబ్బారావు, కోట శ్రీనివాసరావు, పోలిశెట్టి చంద్రశేఖర రావు గారు, మండల కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.




## గ్రామాలలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: బేస్తవారిపేట గ్రామపంచాయతీ పరిధిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం గ్రామసభ, ప్రతిజ్ఞ, మొక్కలు నాటడం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, గ్రామ ప్రజలతో మనం పరిశుభ్రంగా ఉండడంతో పాటు పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి వ్యక్తి కొంత సమయం కేటాయించి ప్రతి సంవత్సరం 100 గంటలు వారానికి రెండు గంటలు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్ర ప్రదేశ్ సాధించడం ధ్యేయమని వ్యక్తిగతంగా పరిసరాలను ఈ పరిశుభ్రపర చనే కాకుండా ఇతరులను అపరిచిద్దం చేయకుండా నా కుటుంబం నా కార్యాలయం పరిశుభ్రంగా ఉంచటానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఎక్కడైనా పరిశుభ్రత ఉండి అంటే దానికి కారణం ఆ దేశ ప్రజలు వీధి వీధికి వాడవాడకు స్వచ్ఛ్ ఆంధ్ర మిషన్ ద్వారా స్వచ్ఛభారత్ కోసం ప్రచారం చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.వి.రంగానా యకులు, తహసిల్దార్ ఎ.జితేంద్ర, డిప్యూటీ ఎంపీడీవో జిలాని బాషా, ఆర్డ బ్ల్యూఎస్, ఏఈ నాయక్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సచివాల సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సామాజిక వైద్యశాలలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్







నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నంలో ఆరోగ్యకరమైన మహిళలు చిన్నపిల్లలు ప్రతి కుటుంబంలో ఉండాలని దేశంతోసశక్త సమాజం అనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము నిజాంపట్నం సామాజిక వైద్యశాలలో శనివారం మెగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత అనగాని శివప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మహిళలు ఆరోగ్యంగా శక్తి వంతమైన కుటుంబంగా ఉండాలన్నారు. మహిళా ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం సశక్తి అవుతుంద న్నారు. సమాజం ఆరోగ్యవంతంగా ఉండాలంటే ముందుగా మహిళలు రక్తహీనత, పోషక ఆహార లోపం, సంబంధిత వ్యాధుల నుండి దూరంగా ఉండాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రతి గ్రామంలో తీసుకు వెళు తున్నారు. ఈ సందర్భంగా ఎక్సరే విభాగాన్ని మరియు రక్తదాన శిబిరాన్ని సత్యప్రసాద్ ప్రారంభించారు. మరియు ఆయుర్వేద శిబిరాన్ని పరిశీలించి గర్భిణీ స్త్రీలకు బాల సంజీవిని పంపిణీ చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 22 మంది రక్తం దానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా 14 రకాల ఆరోగ్య వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం టౌన్ టిడిపి అధ్యక్షులు ఖాదర్ బాబు, నిజాంపట్నం వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు,మైలా నరేష్ యాదవ్, ఎంపీటీసీ నాజర్ ఖాన్, మరకా మునలయ్య, వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు దబ్బకూటి పంచి బొట్లు, నాయుడు గోపి, నరసింహమూర్తి నాయుడు, అన్ని రోగాలకు సంబంధించిన వైద్యులు మరియు నిజాంపట్నం వైద్యశాల డాక్టర్లు, మరియు అంగన్వాడి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రసాయనాలు లేని వ్యవసాయం ఆరోగ్యం



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి రైతు ఒక ఎకరా పొలం లో రసాయనాలు లేని వ్యవసాయం చేయాలని తద్వారా మన ఆరోగ్యం మెరుగుపడుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు సూచించారు. శని వారం మండల పరిధిలోని కారు మూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విభాగం లో భాగంగా బి ఆర్ సి (కషాయాలు) షాప్ ను గ్రామ సర్పంచ్ గుడి రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ ఓ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాల గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు ఖర్చు తగ్గి ఆదాయం పొందొచ్చని రైతులకు తెలియజేశారు అలాగే ఇంటిదగ్గర పెరటి తోటల పెంపకం ప్రాముఖ్యత కూడా తెలియజేశారు. రేపల్లె మండల ప్రకృతి వ్యవసాయ శాఖ విభాగ ఇంచార్జ్ వినయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఈ రోజు నుండి పొలంలో వచ్చే చీడపీడ లకు కొట్టే రసాయనాల బదులు ప్రకృతి వ్యవసాయం లో వాడే కషాయాలు తయారు చేసే విధానం ఎంత మోతాదు వాడాలి వాటి పనితనం అలాగే వాటి ధరలు ఏ కషాయం అయినా లీటరు రెండు వందలు లోపే అని వివరించి చెప్పారు వాటిలో వరి మీద వాడే ఫొటాష్ దానికి నిదర్శనంగా అరటి బొత్తలో మోవు నల్ల బెల్లము తో పొటాష్ తయారీ విధానం చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో యజమాని చిలక సామ్రాజ్యం గ్రామ వ్యవసాయ సహాయకులు యశ్వాని ప్రకృతి వ్యవసాయ విభాగంలో పనిచేసే ఐ సి ఆర్ పి లు వెంకటేశ్వర్లు విజయలక్ష్మి రమేష్ పాల్గొన్నారు .

## ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందించాలి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పెద్ద దోర్నాల మండల రెండవ మహాసభలు ఈరోజు శివసదనం ఆవరణలో ముసులపల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలకు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జె.జయంతిబాబు, పమిడి వెంకటరావులు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో కార్పొరేట్ అనుకూల విధానాలను పాటిస్తూ, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా, కార్పొరేట్లకు కారు చౌకగా వ్యవసాయ ఉత్పత్తులని అప్పజెప్పే విధానాలు కొనసాగుతున్నాయి అన్నారు. ఫలితంగా రైతులకు ఏ ఒక్క పంటకు కూడా గిట్టుబాటు ధర లేక దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ 11 సంవత్సరాల కాలంలో 1,40,000 వేల మంది రైతులు ఆత్మహత్యలు జరిగినాయి అన్నారు. ప్రభుత్వ రంగంలోని యూరియా ఉత్పత్తి పరిశ్ర మలను మూసి వేయడం వల్ల దేశంలో యూరియా కొరత ఏర్పడిందన్నారు. ఈ మహాసభలో రైతు సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య, గాలి వెంకటరామిరెడ్డి, మార్కాపురం మండల రైతు సంఘం కార్యదర్శి గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి డికెయం రఫీ, సిఐటియు మండల నాయకులు శీలం. ఏసేబు, పానుగంటి పిచ్చయ్య తదితరు లు మండల మహాసభలో ఉపన్యసించారు.

## లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ హుండీ లెక్కింపు



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండపై వెంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవ స్థానం నందు హుండీ లెక్కింపు కార్యక్రమం శని వారం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ అద్దంకి డివిజన్ పరిశీలకులు ఎం వెంకటేశ్వరరావు పర్యవేక్షించగా పాలకమండలి చైర్మన్ గుంజి శ్రీనివాసరావు, సభ్యుల సమక్షం లో కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం ఆరు నెలల ఐదు రోజుల కాలానికి రూ.5,35,165 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో మద్దినేని శ్రీనివాసరావు తెలిపారు.



## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన వేటపాలెం విద్యార్థులు

వేటపాలెం, మేజర్‌న్యూస్: పందిళ్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం జరిగిన చీరాల డివిజన్ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో వేటపాలెం జిల్లా పరిషత్ గరల్స్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పందిళ్లపల్లి హైస్కూల్ కు చెందిన వైష్ణవి 100 మీ. హై జంప్, లాంగ్ జంప్‌లలో ప్రథమ స్థానం, డిస్కస్ త్రో లో ద్వితీయ స్థానం, రోజా 200 మీ. ప్రథమ స్థానం, 100 మీ ద్వితీయ స్థానం, చాందిని యోగ అండర్ 14లో, కావ్య యోగ అండర్ 17లో ద్వితీయ స్థానం, గాయత్రి హేమర్ త్రో, జావలిన్‌లలో ద్వితీయ స్థానం, సుశాంత్ చక్రి చెస్‌లో ద్వితీయ స్థానం పొంది జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా విజేతలను ప్రధానోపాధ్యాయులు దేవరకొండ. సరోజిని, స్టాఫ్ సెక్రెటరీ కె.సోమశేఖర్, పి.ఈ.టి.లు జె.దేవబిక్షం, జె. శ్రావణి, టీచర్స్, విద్యార్థులు అభినందించారు.



## హుడా అనుమతులు లేకుండా ప్లాట్లు వేయరాదు: ఇంచార్జ్ ఎంపీడీవో

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పంచాయతీ పరిధిలో ఉన్న స్థలాల్లో హుడా అనుమతులు లేకుండా ఎవరైనా ప్లాట్లు వేసి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని ఇన్చార్జ్ ఎంపీడీవో ఎంవి నరసింహ రమణమూర్తి పేర్కొన్నారు. శని వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో లేఅవుట్లపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 30వ తేదీ లోపు 2025కి ప్లాట్లు వేసి ఉంటే వాళ్లు అర్హులని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో ప్లాట్లు వేసి ఉంటే ఉడ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ప్లాట్ల నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలకోటయ్య పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కూడా కల్పించడం జరిగింది అన్నారు. డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు తోపాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కారు



- అన్నయ్య మృతి, తమ్ముడుకు తీవ్ర గాయాలు
- స్వర్ణ రోడ్డులోని టపాసులు గూడెం వద్ద ఘటన
- మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలింపు
- తమ్ముడుకు చికిత్స అందిస్తున్న వైద్యులు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కారంచేడు పోలీసులు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో అన్నయ్య అక్కడికక్కడే మృతి చెందగా తమ్ముడు తీవ్ర గాయాలైన సంఘటన కారంచేడు మండలం స్వర్ణ రోడ్డులోని టపాసుల గూడం వద్ద శనివారం జరిగింది. క్షతగాత్రుడు తెలిపిన వివరాల ప్రకారం జై పంగులూరు మండలం, ఆర్కెట్ల వారిపాలెంకు చెందిన కొమర బత్తిన శ్రీనివాసరావు (58), కొమర బత్తిన శేఖర్ బాబు ఇద్దరు అన్నదమ్ములు పొలం పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే చీరాల పట్టణంలోని రైల్వే ఓవర్ సమీపంలో వారి మేనకోడలు వివాహ శుభకార్యం నిమిత్తం అన్నదమ్ములిద్దరూ హాజరయ్యారు. వివాహం అనంతరం తిరిగి స్వగ్రామం కు చేరుకునేందుకు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ఉండగా స్వర్ణ రోడ్డులోని టపాసుల గూడం వద్ద స్వర్ణ వైపు నుండి ఎదురుగా వస్తున్న కారు ఒక్కసారిగా ఢీకొట్టింది. ఈ ఘటనలో అన్నయ్య శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన శేఖర్ ను స్థానికులు గమనించి 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. అయితే తమ్ముడు శేఖర్ కూడికాలుకు తీవ్ర గాయం అయింది. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న కారంచేడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడుకు భార్య పిల్లలు ఉన్నారు. అయితే శుభకార్యంలో తనతో కలసి వచ్చి తోడుగా ఉండి తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్నయ్య మృతి చెంది ఇక లేడు అని తెలియడంతో తమ్ముడి రోధన మిన్నంటింది.



## శ్రీకాళహస్తి సన్నిధిలో గంగసాని దంపతులు

పామూరు, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి వాయులింగేశ్వర స్వామి సన్నిధానంలో పామూరు మండలానికి చెందిన ప్రముఖ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, ఆయన సతీమణి, పామూరు మండల ఎంపీపీ గంగసాని లక్ష్మీ కలిసి కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఆలయానికి విచ్చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరమశివుని వాయు లింగ రూప దర్శనం చేసుకుని మండల ప్రజల శ్రేయస్సు, అభ్యున్నతి కోసం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు ఏలికా అచ్చయ్య, మితికల బాలకృష్ణ, మన్నెం మాధవ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం పర్ణశాలలో మండల టిడిపి నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భద్రాచలంలోని రాములవారు వనవాసం చేసిన పర్ణశాలలో శనివారం మండల టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పర్ణశాలలోని సీతారాముల విగ్రహాలను దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మండల పరిషత్ టిడిపి ఫ్లోర్ లీడర్ డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మండల సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తుల వెంకటాద్రి, నాయకులు బండారు వెంకటరామయ్య, జివియస్ తదితరులు ఉన్నారు.

## మహానేత ఇరిగినేనికి ఘన నివాళులు



పామూరు, మేజర్‌న్యూస్: మహానేత దివంగత ఎమ్మెల్యే ఇరిగినేని తిరుపతి నాయుడు జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మోపాడు గ్రామంలో ఇరిగినేని ఘాటుపై తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బొట్లగూడూరు గ్రామంలో నెలకొల్పబడిన ఇరిగినేని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోటపాటి జనార్ధన్ రావు మాట్లాడుతూ కనిగిరి మాజీ శాసన సభ్యులు దివంగత ఇరిగినేని తిరుపతి నాయుడు రాజకీయ నాయకుడు కాదని ప్రజానాయకుడిగా చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగినేని రవీంద్రబాబు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మార్నేని రామకృష్ణ,గుర్రం వెంకటేశ్వర్లు, దారపనేని సుబ్బారావు, దేవరపు మాల్యాద్రి, కోటపాటి నరసింహారావు, పందిటి హరీష్, యిర్రి కోటిరెడ్డి, మన్నం రమణయ్య, దయండే శివశంకర్, షేక్ గౌస్ బాషా, ఆరెకొండ హరిప్రసాద్, నొస్సం నాగేంద్ర చారి, మెడబలిమి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## కోవిలంపాడులో స్వస్త్ నారీ-సశక్త్ పరివార్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కేంద్రప్రభుత్వం ప్రారంభించిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం శనివారం మండలంలోని కోవిలంపాడు సచివాలయం పరిధిలో నిర్వహించి సుమారు 100మందికి పైగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు ప్రభుత్వ వైద్యాధికారులు తెలిపారు. ఈసందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యవంతంగా ఉండేలా మెరుగైన వైద్యసేవలు అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక పథకం ప్రారం భిం చినట్లు అదేవిధంగా మహిళలు దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంగా కార్యక్ర మం రూపొందించినట్లు మహిళలు వైద్యసేవలు ఉపయోగించుకుని ఆరోగ్య వంతంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్య నియ మాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు, స్థానిక నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్యసిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వానపాముల ఎరువుల తయారీపై అవగాహన



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కూటగుండ్ల మరియు పెద్ద దాసర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శనివారం నాడు ఆత్మ, ఒంగోలు వారి సహకారంతో వానపాముల ఎరువు ( వర్మి కంపోస్ట్) తయారీ విధానంపై వ్యవసాయ శాఖ మరియు ఆత్మ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు ప్రదర్శన క్షేత్రాలు నిర్వహించడం జరిగినది. పశువుల వ్యర్ధాలు మరియు పంటల అవశేషాలను ఉపయోగించుకొని తక్కువ ఖర్చుతో వర్మి కంపోస్ట్ యూనిట్ నిర్వహణ పద్ధతులను మండల వ్యవసాయ అధికారి రవికుమార్ రైతులకు తెలియజేశారు. గత కొన్ని దశాబ్దాలుగా రసాయనిక ఎరువుల ప్రభావంతో జీవం కోల్పోయిన పంట పొలాలను బాగు చేసుకునే పద్ధతులలో భాగంగా రైతులు రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా వర్మి కంపోస్ట్ ఎరువులను తక్కువ ఖర్చుతో ఇంటి వద్దనే తయారు చేసుకొని వాడుకున్నట్లయితే పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు ఆరోగ్యవంతమైన ఆహార ఉత్పత్తులను పొందవచ్చు అన్నారు. వర్మి కంపోస్టులో స్థూల పోషకాలతో పాటు పంటలకు ఎంతో అవసరమైన సూక్ష్మ పోషకాలు కూడా మెండుగా లభిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ విస్తరణ అధికారి గోపికృష్ణ, కనిగిరి ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ సురేఖ వర్మీ కంపోస్ట్ తయారీలో రైతులు పాటించవలసిన మెలకువలను వివరించారు. వర్మీ కంపోస్ట్ యూనిట్ ద్వారా ఎరువుల ఉత్పత్తి తో పాటు వానపాముల ఉత్పత్తిని కూడా చేసుకొని అవసరమైన వినియోగదారులకు అమ్ముకున్నట్లయితే మంచి లాభాలను ఆర్జించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆంధ్ర కాశయ్య, రైతులు మాల్యాద్రి, వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నంగంజా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి ఆద్వర్యంలో స్వచ్ఛ-పక్వాడ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నగంజాం గ్రామంలో ఆలీ ఖాన్ సెంటర్ నందు ఎన్.సి.సి విద్యార్థులు, స్కాట్ అండ్ గైడ్స్ విద్యార్థులు సంయుక్తంగా మానవహారాన్ని ఏర్పాటు చేసారు. ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాసరెడ్డ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రాముఖ్యత, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అనంతరం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను పూర్వ ఎన్.సి.సి అధికారి ఎస్. నరసింహా రావు విద్యార్థులతో చేయించారు. చివరిగా పాఠశాలలో ఎన్సిసి విద్యార్థులతో, స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఎన్సిసి అధికారి సుబ్బారావు, స్కాట్స్ అండ్ గైడ్స్ టీచర్లు రామకోటి రెడ్డి, జ్యోతి, పిడీలు అంకమ్మ, కృష్ణారావు, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు ప్రశంసాపత్రం అందుకున్న వై.వి.సుబ్బారావు, జె.భారతిలకు శనివారం మండలంలోని శీలంవారిపల్లె కదిరివెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నత ప్లస్ కళాశాలలో పాఠశాల సముదాయ సమావేశం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసి విద్యాభివృద్ధికి కృషిచేసినపుడు తగిన గౌరవం గుర్తింపు వస్తుందని అంతేకాకుండా పనిచేస్తున్న పాఠశాల అభివృద్ధికి కృషిచేసి గ్రామస్థుల అభిమానం ప్రశంసలు పొందినపుడు అవార్డులు వస్తాయని ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న వై.సుబ్బారావు, జె.భారతిలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ పాఠశాల సముదాయ ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బోడప్రసాద్, యస్.చౌడేశ్వరమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం వద్ద గుండ్లకమ్మ వాగు ఉధృతి



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని జేపీ చెరువు గ్రామ సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి ఆలయం శనివారం భక్తులు దైవ దర్శనానికి వచ్చి ఉన్న సమయంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గుండ్లకమ్మ వాగులో ఉధృతి ఒక్కసారిగా పెరిగింది. ఈ పరిస్థితిని గమనించిన ఆలయ అధికారులు, ఈఓ, స్థానిక పోలీస్ సిబ్బంది వెంటనే చర్యలు చేపట్టారు. పోలీసులు, అధికారులు ట్రాక్టర్ల, త్రాడు సహాయంతో భక్తులను సురక్షితంగా వాగును దాటించి, వారి ఇళ్లకు పంపించారు. ఎవరికి కూడా ఎలాంటి ప్రమాదం జరగకుండా భక్తులను రక్షించగలిగారు. మధ్యాహ్నం తర్వాత భక్తులను ఆలయానికి అనుమతిం చరలేదని అధికారులు స్పష్టంగా తెలిపారు. రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు స్వయ ంగా చిన్న పిల్లలను వాగును దాటించడంలో సహాయం చేసి, వారి భద్రతకు శ్రద్ధ చూపారు. భక్తులకు అపాయం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.





## జిల్లా కలెక్టర్ రాజాబాబును కలిసిన లంకా దినకర్, విజయకుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజా బాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఛాంబర్‌లో కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి, శాలువాతో సత్కరించారు. అదే విధంగా ఏపీ మాల కార్పొరేషన్ చైర్మన్ డా. పెదపూడి విజయ్‌కుమార్ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాలోని పలు అంశాలపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా ఎస్సీ కార్పొరేషన్ ఆస్తుల పరిరక్షణ, బలోపేతంపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అదే విధంగా లంకా దినకర్‌తో పలు విషయాలపై చర్చించారు. వెలుగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసి పశ్చిమ ప్రకాశం జిల్లాలో త్రాగు, సాగు, పారిశ్రామిక అభివృద్ధికి నీటి వసతి కల్పించాల్సిన అవసరంపైన చర్చ జరిగింది.

## ఎమ్మెల్యే బోండా అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి: కృష్ణారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: 19వ తారీకు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ సీనియర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పి. కృష్ణయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యలను వెంటనే వాపస్ తీసుకోవాలని జై శ్రీకృష్ణ బిసి సమితి వ్యవస్థాపకులు ద్రావిడ దేశం కృష్ణారావు డిమాండ్ చేశారు. శనివారం ప్రకటన ద్వారా సీనియర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి క్రమశిక్షణ గల నటువంటి బీసీ సామాజిక వర్గానికి చెందిన పి .కృష్ణయ్య, అతని సర్వీస్ లో టీటీడీ ఈవోగా, జిల్లా కలెక్టర్‌గా అనేక రాష్ట్రస్థాయి ఉన్నత పదవులు బాధ్యతలు స్వీకరించి ప్రభుత్వ మన్ననలు పొందినటువంటి పి. కృష్ణయ్యపై విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు సాక్షాత్తు అసెంబ్లీ సాక్షిగా కృష్ణయ్యపై మాట్లాడటం దురదృష్టకరం అని అన్నారు. ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేసే సెంట్రల్ ఎమ్మెల్యే ఉమా గారు పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టడంలో భాగంగా తమ నియోజకవర్గంలోని ఫ్లెక్సీలు కట్టడం ఆపేసి పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆదర్శప్రాయుడిగా నిలిస్తే సంతోషిస్తామని బీసీ సామాజిక వర్గానికి చెందిన ఐఏఎస్ అధికారిపై అనుచిత వ్యాఖ్యలను వాపస్ తీసుకోకపోతే బీసీ సంఘాలు చూస్తూ ఊరుకుండబోవని తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ అధ్యక్షులు చిరుమామిళ్ల గోపికృష్ణ, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బంకా చిరంజీవి, బీసీ నాయకులు సాదం నరసింహారావు, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో 'స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర'



చీమకుర్తి, మేజర్ న్యూస్: చీమకుర్తి మున్సిపాలిటీలో ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చీమకుర్తి పురపాలక సంఘంలో గ్రీన్ ఏపీ కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం నందు మరియు దొనకొండ రోడ్డు నందు మొక్కలు నాటడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు మన్నం ప్రసాద్,కె.గంగాధర్ రావు, జి.కోటేశ్వర రావు, షేక్ జానీ, 12వ వార్డ్ కౌన్సిలర్ జి.అంజని, 13వ వార్డు కౌన్సిలర్ జి.రమాదేవి, మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణ, మున్సిపల్ ఇంజనీర్, సానిటరీ ఇన్స్పెక్టర్, పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు భూ పంపిణీ కోరుతూ 24న విజయవాడలో మహాధర్నా



ఒంగోలు, మేజర్‌న్యూస్: పరిశ్రమల పేరుతో, కారిడార్లు, పారిశ్రామిక ఉత్పత్తి కేంద్రాల పేరుతో ప్రభుత్వం భూమి సేకరించిన ప్రాంతాల్లో గత దశాబ్ద కాలంగా జిల్లాలో పరిశ్రమలు ఏవి ఏర్పాటు చేయలేదని, అటువంటి ప్రాంతాల్లో పరిశ్రమలైనా ఏర్పాటు చేయాలి, లేదా ఆ భూములను సాగుకు యోగ్యంగా మార్చి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎల్బీజీ భవన్‌లో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్ల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఏర్పడి 55 ఏళ్లు అవుతున్నదని, పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య వైద్య కేంద్రాలు, రహదారులు, రవాణా సౌకర్యాలు కల్పించుట ద్వారా అభివృద్ధి సాధ్యమని అన్నారు. రాజధాని కాకపోయినా ప్రత్యేక కారిడారును ఏర్పాటు చేసి వెనకబడిన ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని నాటి ప్రభుత్వం చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలాయని అన్నారు. అందువలన సేకరించిన భూమిలో పరిశ్రమలైనా పెట్టాలి, లేదా సాగుకి యోగ్యంగా మార్చి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని ఈనెల 24వ తేదీన విజయవాడలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ప్రజలు ఆ ధర్నాకు తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశానికి ముందుగా ఇటీవల కాలంలో మరణించిన అమరవీరులకు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కేజీ మస్తాన్, వెల్లంపల్లి ఆంజనేయులు, గుమ్మా బాలనాగయ్య, ఉబ్బ వెంకటేశ్వర్లు, వేసపోగు మోజెస్, కొమ్మాలపాటి మాల్యాద్రి, మల్లెల సంపూర్ణ, కంకణాల వెంకటేశ్వర్లు, జాలా అంజయ్య, తన్నీరు సుజాత, పిల్లి కృష్ణ, అన్నవరపు శేషారావు, పి శ్రీను, ఈదర సుబ్బారావు, కే వెంకటమ్మ, వై వీరనారాయణ పాల్గొన్నారు.

## చీమకుర్తి సి.హెచ్.సిలో 'డెర్మాయిడ్ సిస్ట్' ఆపరేషన్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి సి. హెచ్.సి.లో కుడివైపు అండాశయం లో గడ్డతో బాధపడుతున్న మహిళలకు డాక్టర్. ఉష డాక్టర్ శ్వేత డాక్టర్ ఝాన్సీ పాల్గొని అరుదైన ఆపరేషన్ చేసి అండాశయములోని గడ్డం తొలగించారని సి. హెచ్‌సి. హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఆర్.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. నిప్పట్లపాడు గ్రామానికి చెందిన ఓ.దీవెన కుమారి 21 సంవత్సరాల మహిళ ఈ నెల 16వ తేది సి. హెచ్. సి.,లో కుడివైపు అండాశయం నందు గడ్డతో ఆసుపత్రిలో చేరారని, 18వ తేదీ కుడివైపు అండాశ యంలోని గడ్డకు ఆపరేషన్ చేసి తొలగించారని, గడ్డ కొవ్వు పదార్థాలు ఉన్నాయని, ఇటువంటి గడ్డలను "డెర్మాయిడ్ సిస్ట్" అని, ఇది చాలా అరుదుగా వస్తుంటాయని, వీటిలో 1-2 శాతం క్యాన్సర్‌లోకి మారే అవకాశాలు ఉన్నాయి అన్నారు. ఆపరేషన్ చేసిన తర్వాత మహిళ ఆరోగ్యం నిలకడగా ఉందని సి. హెచ్‌సి., సూపరింటెండెంట్ డాక్టర్. ఆర్.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

## మండల స్థాయి స్కూల్ గేమ్స్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 17,18 తేదీల్లో గిద్దలూరు మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలు, ఎంపికలు ఘనంగా ముగిశాయి. ఈ క్రీడల్లో స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినీలు అండర్ 17 కబడ్డీలో డి.రహేన, ఎం.అనుషా, ఎస్.కె సుహానా, షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్‌లో ఎస్కే సమీరా, హర్షవర్ధిని, యోగలో ముగ్గురు, అండర్ 14 ఖోఖో షాహిన్, కీర్తి, పి.వైష్ణవి, ఎంవి వైష్ణవి, కబడ్డీలో బి.కృతి, ఎస్.కె నజీమున్నీసా, సుహానా, యోగాలో నజురున్, షటిల్ బ్యాడ్మింటన్‌లో అమ్ములు, ఆసిఫా అద్భుత నైపుణ్యం కనబరచారు. అండర్-17 100 మీటర్స్‌లో సిహెచ్ నిహారిక,400 మీటర్లలో ఏవి నాగేశ్వరి, లాంగ్ జంప్‌లో రహేన, ఎనిమిది వందల మీటర్లలో ఏవి నాగేశ్వరి, గెలుపొంది డివిజన్ స్థాయికిఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి పోలా నాగభూషణ్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు జి.శోభన్ బాబు, జి.సువర్ణ లత, ఎం.ధనలక్ష్మి, సీనియర్ ఉపాధ్యాయులు ఎల్.సగీర్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.



## చరిత్ర సృష్టించిన ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీ

### శిక్షణ పొందిన 11 మంది క్రీడాకారులకు డీఎస్సీలో ఉద్యోగాలు

### ఖో ఖో ద్రోణాచార్యులు పిడి సీతారామిరెడ్డి

పంగులూరు, మేజర్‌న్యూస్: ఎన్నో వందల మంది క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా శిక్షణ అందించిన సీతారామరెడ్డి ఎస్ ఆర్ ఆర్ ఖోఖో అకాడమీ చరిత్ర సృష్టించింది. ఎస్ ఆర్ ఆర్ అకాడమీలో ఆరు నెలలు శిక్షణ పొంది గోవాలో జరిగిన జాతీయ ఖో ఖో క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించిన ఆంధ్రప్రదేశ్ పురుషుల జట్టు నుండి 11 మంది క్రీడాకారులు డీఎస్సీ ద్వారా స్పోర్ట్స్ కోటా నందు వ్యాయామ ఉపాధ్యాయులుగా ఉద్యోగం పొంది చరిత్ర సృష్టించారని ఖో ఖో ఫెరడేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మేకల సీతారామరెడ్డి అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని ఎమ్మెస్సార్ అండ్ బి ఎన్ ఎం జూనియర్ కళాశాల ఆవరణలోని ఎస్ ఆర్ ఆర్ అకాడమీలో పిడి సీతారామరెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగాలు సాధించిన క్రీడాకారులకు అభినందన సభ నిర్వహించారు. 11 మంది క్రీడాకారులకు ఘన సన్మానం నిర్వహించారు. క్రీడల ద్వారా పరీక్షలతో సంబంధం లేకుండా ప్రతిభ ఆధారంగా మెగా డీఎస్సీలో ఉద్యోగాలు ఇవ్వడం కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందని మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్ అన్నారు. క్రీడాకారుల ను ఇంతగా ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వానికి సీతారామి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, క్రీడామంత్రి రాంప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అని మినీ రవి నాయుడు, మంత్రి గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎమ్మెల్యే గరటయ్య ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఖో ఖో ఫెర్డేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మేకల సీతారామిరెడ్డి, గోవా టీం కోచ్ డి ఎల్ నారాయణ, మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్, రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి వీరనారాయణ, రాయిని వెంకట సుబ్బారావు, కుర్ర వెంకట్రావు, చిలుకూరి వీరరాఘవయ్య, బాచిన వీరాంజనేయులు, జై పాలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం మా ప్రధాన లక్ష్యం



పామూరు, మేజర్‌న్యూస్: రైతు సంక్షేమం మా ప్రధాన లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు అన్నారు. శనివారం మండలంలోని బొట్లగూడూరు రైతు సేవా కేంద్రంలో అన్నదాతలకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటపాటి జనార్ధన్ రావు మాట్లాడుతూ యూరియా సరఫరా ద్వారా రైతులు తమ పంటలకు కావలసిన మద్దతు పొందుతారన్నారు. రైతుల అభివృద్ధి కోసం టిడిపి కూటమి ప్రభుత్వం అన్ని అవకాశాలను వినియోగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇరిగినేని రవీంద్రబాబు, కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ్ రమా శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, తెలుగుదేశం పార్టీ నేతలు గుర్రం వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సురేష్‌ను పరామర్శించిన అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: హైదరాబాద్‌లోని తన నివాసం నందు అనారోగ్యం కారణంగా విశ్రాంతి తీసుకుంటున్న డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జి అన్నా రాంబాబు పరామర్శించారు.

సూర్య www.suryaa.com
ఆదివారం 21 సెప్టెంబర్ 2025


# బాపట్ల మెడికల్ కళాశాల పూర్తి చేస్తాం: ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం హైయంలోనే బాపట్ల మెడికల్ కళాశాల పూర్తి చేస్తానని ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ అన్నారు. శనివారం పట్టణంలోని అసంపూర్తిగా నిలిచిపోయి ఉన్న మెడికల్ కళాశాలను తన సిబ్బందితో పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి 2021లో శంకుస్థాపన చేసి మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామన్నారు. మాట తప్పినందుకు రాష్ట్ర ప్రజలు 11 సీట్లు కేటాయించారు అని ఎద్దేవో చేశారు. బాపట్ల మెడికల్ కళాశాల మొదటి విడతలో నాబార్డు నిధులు 200 కోట్లకు పైగా విడుదలయితే ఆ నిధులు ఎక్కడికి వెళ్లాయి. పనులు చేసిన కాంట్రాక్టర్ కు వైసిపి ప్రభుత్వం బిల్లులు ఎందుకు చెల్లించలేదు సందర్భంగా వైసీపీని నిలదీశారు. ప్రజలిచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకొని ఎందుకు రాష్ట్రం సంక్షేమ అభివృద్ధి పరుగుల ప్రతిమని ఇందులో భాగంగా బాపట్ల మెడికల్ కళాశాలలో కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో తెస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బూత్ స్థాయి కమిటీలకు అవగాహన

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశ మందిరము నందు శనివారం బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ బూత్ స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ స్థాయి అధికారులకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై అవగాహన కల్పించడమైనది. ఈ సందర్భంగా బాపట్ల తాసిల్దార్ షేక్ సలీమా మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈనెల 25 తేదీలోపు పూర్తిచేయాలన్నారు. స్థాయిలో ఏమైనా సంబంధిత అధికారులు ద్వారా తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, పిట్టలవానిపాలెం తహసిల్దార్ వెంకటేశ్వరరావు , సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాతావరణంను పరిరక్షించుకోవాలని టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు మాడా శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నీడనించే, ఔషధ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మునిపల్లే చిన్న ,గరిగంటి శ్రీనివాసరావు, సాయన రాంబాబు, మర్రి భవన్నారాయన, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోండి

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవోలు ఎన్ మధుసూదనరెడ్డి, సీవీ రమణారెడ్డిలు అన్నారు. మండలంలోని గలిజేరుగుళ్ల, పిటికాయగుల్ల, స్థానిక జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల్లో 3వ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధే ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యంగా ఉండాలని సూచించారు. సీ, డీ గ్రేడ్ విద్యార్థులను ఏ, బీ గ్రేడ్లు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా క్లస్టర్ పరిధిలోని పాఠశాలల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, సీ,డీ గ్రేడ్ విద్యార్థుల రెమెడియల్ శిక్షణ, ఉపాద్యాయుల బోధనా పద్ధతులు, టీచర్స్ హ్యాండ్ బుక్స్, అస్సెస్మెంట్ బుక్స్, డ్రాప్ఔట్ విద్యార్థుల కారణాలు తదితర అంశాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ చైర్మన్లు ఎన్ భాస్కరరావు, ఎస్ బీవీ ఆర్ కృష్ణారెడ్డి, ఎం.శ్రీదేవి సిఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అశ్రునయనాల మధ్య అగ్నివీరుని అంత్యక్రియలు



బాపట్ల, మేజర్‌న్యూస్: మండలం లోని వెదుళ్ళపల్లి బేతపూడి గ్రామానికి చెందిన అగ్నివీర్ మేడి బోయిన వెంకట దుర్గా నరేంద్ర రెడ్డి పార్దేవదేహంపై మువ్వన్నెల జెండాను కప్పి, రీత్‌ను పార్థివ దేహం పై ఉంచి ఘనమైన నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ శీలా ఆదేశాల మేరకు సూపరింటెండెంట్ ఆనందరావు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ తరపున స్వర్గీయ అగ్నివీర్ పార్థివ దేహం పై గౌరవార్థం రీత్ తో నివాళులు అర్పించారు. సూపరింటెండెంట్ ఆనందరావు మరియు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు లు కలిసి రాజస్థాన్ నుండి వచ్చిన ఆర్మీ అధికారులు తెచ్చిన డాక్యుమెంట్స్ ను పరిశీలించి పార్థివ దేహం అప్పగింత తంతును పూర్తి చేయించటం మరియు పంచాయతీ సర్పంచ్/కార్యదర్శుల తో అవసరం ఉన్న పత్రాలను కూడా దగ్గర ఉండి త్వరత్వరగా పూర్తి చేశారు. స్వర్గీయ అగ్నివీర్ మేడిబోయిన వెంకట దుర్గా నరేంద్ర రెడ్డి అగ్నివీర్ కు ఒక సంవత్సరం పది నెలల 26 రోజులు సర్వీస్ పూర్తి అయిందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్ట ఆదిశేషారెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకటకృష్ణారావు, జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్, సీనియర్ మాజీ సైనికులు కే ఆంజనేయులు, డి వెంకటేశ్వర్లు, మర్రి వీర స్వామి, సింగయ్య, గోవర్ధన్ రెడ్డి, డి.ప్రసాద్, రాయపూడి శ్రీనివాసరావు, పసుపులేటి ప్రసాద్ మొదలగు మాజీ సైనికులు, 23 ఎన్‌సిసి ఆంధ్ర బెటాలియన్ అధికారులు పాల్గొన్నారు.

## చెట్లు నాటి కాలుష్యాన్ని నివారించండి: తహసీల్దార్



భట్టిప్రోలు, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ చెట్లను పెంచి పర్యావరణాన్నీ కాపాడాలని భట్టిప్రోలు తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు మండల రెవిన్యూ కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ మేక శ్రీనివాసరావు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర..స్వచ్ఛభారత్ ముఖ్య ఉద్దేశం నెలలో మూడవ శనివారం నిర్వహించే ఒక కార్యక్రమమని అన్నారు. ఆర్థిక వ్యవస్థను రూ 308 లక్షల కోట్లకు,తలసరి ఆదాయాన్ని రూ 55 లక్షలకు పెంచే లక్ష్యంతోను,మరియు గ్రామాల పరిశుభ్రత పాటింపు,ఘన వ్యర్థాల మెరుగుపరుచుట, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం,తడి, పొడి చెత్తను వేరుచేయడం వంటి కార్యకలాపాలను నిర్వహిస్తారని సందర్భంగా తహసిల్దారు శ్రీనివాసరావు తెలియపరిచారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది లక్ష్మీ ప్రసన్న,జే ఏ శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద్ర కార్యక్రమం



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చీరాల పట్టణ విధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పాల్గొని జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చీరాల మున్సిపాలిటీ నుండి ముంతవారిసెంటర్ వరకు నందు పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముంత వారి సెంటర్ నందు మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బాయ్స్ హై స్కూల్ నందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, ఆర్డీవో చంద్రశేఖర్, చీరాల మున్సిపల్ కమిషనర్ రషీద్, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ , మున్సిపల్ కౌన్సిలర్, అధికారులు, విద్యార్థులు, చీరాల మున్సిపాలిటీ సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ఆరోగ్యంతోనే సమాజం అభివృద్ధి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మహిళలు ఆరోగ్యంతోనే సమాజంలో అభివృద్ధికి ముందడుగులో ఉండాలని జరుగు మల్లీ ప్రాథమిక వైద్యాధికారి కావ్యశ్రీ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని నర్సింగోలు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సమస్త నారి శ్వాసక్తి పరివార అభియాన్ కార్యక్రమం ద్వారా గ్రామంలోని స్త్రీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా కొనియాడారు ఆరోగ్యం ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాల్లో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమ సూపర్ సూపర్వైజర్ ఎల్.విజయ, అంగన్వాడి కార్యకర్తలు, హెల్త్ అధికారులు పాల్గొన్నారు.

## బాపట్ల ఏరియా వైద్యశాలలో మార్చురీ బాక్సుల కొరత



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఏరియా వైద్య శాలలో మార్చురీ బాక్సులు కొరతను తీర్చేందుకు ప్రజాప్రతినిధులు సహకారం అందిస్తామన్నారు అని ఏరియా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ శనివారం తెలియజేశారు. అలాగే ఏరియా వైద్యశాలలో అత్యవసర కేసులకు కూడా వైద్యం అందించే దిశగా వైద్యులు కృషి చేస్తున్నారని డాక్టర్ సిద్ధార్థ తెలిపారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మీడియా సహకారంతో నిరుపేదలకు వైద్యమును అందించాలని లక్ష్యంగా వైద్యులు సిబ్బంది కలసి పనిచేస్తున్నామని అన్నారు. కొన్ని అత్యవసర సమయాలలో అనాథ శవాల నిల్వను సంబంధిత కుటుంబ సభ్యులు వచ్చేవరకు మార్చురీలోనే ఉంచవలసిన అవసరం ఉంటుంది గనుక కొన్ని ప్రమాద సంఘటనలలో ఎక్కువ మరణాలు సంభవించినప్పుడు మార్చూరులో బాక్సులు కొరత ఉంటుందని సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ తెలిపారు.

## మొక్కను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మొక్కలు నాటుదాం పర్యావరణ పరిరక్షణకు కాపాడుకుందాం అంటూ ఇంచార్జ్ ఎంపీడీవో ఎంవి నరసింహ రమణమూర్తి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పాలేటిపాడు తూమాడు గ్రామాలలో మూడవ శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. వర్మీ కంపోస్ట్ వల్ల ఉపయోగాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. అన్నారు తడి చెత్త పొడి చెత్త వల్ల ఉపయోగాలు గురించి కూడా అవగాహన కల్పించినట్టు ఈ సందర్భంగా తెలిపారు. అయితే స్వచ్ఛభారత్ కార్యక్రమంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయవలసిన పనులు తప్పకుండా పాటించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. సచివాలయ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం కలిగించే విధముగా విధులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, తూమాడు పంచాయతీ కార్యదర్శి జబీనా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పాల్గొన్నారు.



## సొంత నిధులతో స్మశాన వాటిక శుభ్రం

**- డిసిఎంఎస్ జిల్లా చైర్మన్ శ్యామల కాశిరెడ్డి**

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెదుళ్ళ చెరువు ఎస్సి (మాదిగల) స్మశాన వాటికను తన సొంత నిధులతో శుభ్రం చేయిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి చెట్లను జెసిపి సహాయంతో తొలగించి దాదాపు నాలుగు ఎకరాల వరకు స్మశాన వాటికను శుభ్రం చేయించటం చాలా సంతోషకరమని ఆ గ్రామస్తులు అన్నారు. ఆయన మా ఎస్సీ కాలనీకి ఏ సహాయమడిగినా కాదనకుండా చేస్తున్నందుకు వారికి ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము అదేవిధంగా ఆయన అంచలంచెలుగా రాజకీయాల్లో ఎదిగి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడుతున్న మంచి నాయకుడని ఆ గ్రామస్తులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఎక్కడ లేకున్నా గ్రామస్తులకు జెసిపి అప్పజెప్పి మీరే బాగు చేసుకోండి అనటం చాలా సంతోషకరమైన విషయమని గ్రామ పెద్ద లు తగరం యేసయ్య, కాటిపోగు బర్నబాసు, చాగలమారి రవి, తగరం పౌల్ రాజు, తగరం ఏప్రియం, కాటిపోగు రాజు, చాగలమారి ఎజ్రా, తగరం ఏబే లు, గోన సామిల్, జేపీ రాజు, గ్రామస్తులు దగ్గరుండి పనులను చేయించుకోవడం జరిగినది.



## రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు హైవెండ్ విద్యార్థులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెంలోని హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక అయ్యారని హైవెండ్ హైస్కూల్ ఎండీ బొడ్డు, సాయి మహేంద్ర బాబు తెలిపారు. మేడకొండురీరు మండలం కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో శనివారం నిర్వహించిన ఫెన్సింగ్ పోటీలలు హైవెండ్ హెస్కూల్ విద్యార్థులు బాలుర విభాగంలో మురిని నరసింహరెడ్డి బాలికల విభాగంలో అట్ల దివ్య లు అత్యుత్తమ ప్రతిభకనబరచి ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికైనారు. మహాలక్ష్మి ఫిన్సింగ్ పోటీలలో స్టాండ్ బై గా ఎంపికైంది. త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను పిఇటి వీరశేఖర్ ను ఎండి . సాయి మహీంద్రాబాబు, ఛైర్మన్ ఉదయచంద్రరావు,డైరెక్టర్లు చాందిని, చాందిని, ఆంజనేయప్రసాద్ , వెంకట జ్యోతి ఉపాధ్యాయులు అభినందించారు.



## సమన్వయంతో పనిచేస్తే మండలం అభివృద్ధి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: అధికారులు ,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మండలం అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ యారం వనజ అన్నారు.కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యారం వనజ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు తమ తమ శాఖలు చేస్తున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు.పలువురు సర్పంచ్ లు,ఎంపీటీసీలు తమ గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ షాకిర్ పాషా, ఎంపీడిఓ అద్దురి శ్రీనివాసరావు ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు పందరబోయిన సుబ్బారావు,ఎంపీటీసీలు,సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




## స్వచ్ఛ ఆంధ్రకు అందరు కృషి చేయాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కొరకు అందరూ కృషి చేయాలని కర్లపాలెం తాసిల్దార్ షాకీర్ పాషా అన్నారు. కర్లపాలెం పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కర్లపాలెం పాఠశాల వద్ద ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు మొక్కలు నాటారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి విజయ శ్రీ, జి శ్రీనివాసరావు, ఇనకొల్లు పోలీసు రావు, ఫ్రాన్సిస్, సంతోష్, సుబ్బారెడ్డి, కార్యదర్శి సునీత, ఐసిడిఎస్ కార్యకర్తలు, హెల్త్ సిబ్బంది చర్చలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన ఎస్పీ ఉమామహేశ్వర్



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌ను నూతన ఎస్పీ ఉమామహేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్, ఎస్పీ కలసి జిల్లాలోని అడ్మినిస్ట్రేషన్, లా అండ్ ఆర్డర్, శాంతిభద్రతలు ఇతర అంశాలపై కొద్దిసేపుచర్చించుకున్నారు. పలువురు ప్రభుత్వ అధికారులు కూడా కలెక్టర్ వినోద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పం గుచ్చం అందజేశారు.

# మండలస్థాయి క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో లి"స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలి" ఆధ్వర్యంలో జరిగిన దోర్నాల మండల స్థాయి వివిధ క్రీడాంశముల పోటీల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాల, బాలికలు ప్రాతినిధ్యం వహించి మంచి ప్రతిభను కనపరిచి.డివిజన్ స్థాయి ఎస్. జి.ఎఫ్. క్రీడా, ఆటల పోటీలకు 60 మంది బాల,బాలికలు ఎంపికైయారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్యామ్ ప్రసన్నతాంజలి, వ్యాయామ ఉపాధ్యాయులు పి. రామా నాయక్, హెచ్.రామా నాయక్ తెలిపారు. అండర్ – 14, 17 బాలురు విభాగం అథ్లెటిక్స్ ఈవెంట్స్ మరియు కబడ్డీ, బ్యాడ్మింటన్, యోగా, చదరంగం క్రీడల్లో పాల్గొని ప్రతిభను చాటి, విజేతలు (విన్నర్స్)గా నిలిచికప్స్ , గోల్డ్, సిల్వర్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. ఎస్.జి.ఎఫ్ – మండల స్థాయి క్రీడ పోటీల్లో అద్భుతమైన ప్రతిభను కనపరిచి, ప్రథమ, ద్వితీయ స్థానంలో రాణించి, త్వరలో జరగబోయే మార్కాపురం డివిజన్ స్థాయి ఎస్.జి.ఎఫ్– క్రీడా పోటీలకు 60 మంది బాల, బాలికలు ఎంపికైనందు పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందన సభ ఏర్పాటు చేసి, ఎంపికైన క్రీడాకారులకు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్‌ను, హెచ్.రామా నాయక్‌ను అభినందనలు తెలిపారు. ఓవరాల్ ఛాంపియన్షిప్‌గా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎస్.దావణ్య అథ్లెటిక్స్ ఈవెంట్స్, గేమ్స్‌లో మంచి ప్రతిభను సాధించి 'ఆర్ రౌండ్ ఛాంపియన్షిప్'గా ఎంపికై, మెడల్స్, కప్పును కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారు పి. శ్యామ్ ప్రసన్న తాంజలి , ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్, సీనియర్ ఉపాధ్యాయులు జి. విజయ మాణిక్యం, వి. నాగ మూర్తి, ఎస్.అనసూయ దేవి, షేక్.రహమాన్, టి. వెంకట శివ, షేక్. అబ్దుల్ సలాం, డి పోలయ్య, కె.కిరణ్ కుమార్, కె. శిరీష రాణి, షేక్. మహబూబ్ బి, ఎం.కె. మహాదేవి, కె.అవులయ్య, కె. ప్రసాద్ (ఆర్ట్), యం.అనిత (వర్క్ ఎడ్యుకేషన్), సయ్యద్ నాయబ్ రసూల్ (ఐ.టి.), టి. నరేష్ ( అగ్రికల్చర్) , ఎం. కార్తీక్(ఎలక్ట్రానిక్), ఉపాధ్యాయేతర సిబ్బంది బి.సి.హెచ్. శ్రీరామ్, రామ సుబ్బారెడ్డి, డి.మధు, టి. సౌమ్య , జెడ్ ,సౌజన్య, ఎస్.ఎం.సి . చైర్మన్ షేక్.ఖాదర్ వలీ, అయూబ్, బాల , రఫీ, తదితరులు పాల్గొని అభినందించారు.

## ఆక్వా రైతుల తమ పేర్లు నమోదు చేసుకోవాలి



రేపల్లె,. మేజర్‌న్యూస్: ఆక్వా రైతులు ప్రభుత్వం ద్వారా విద్యుత్ సబ్సిడీ పొందెందుకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిజాంపట్నం డివిజన్ మత్స్య శాఖ సహాయ సంచాలకులు భుక్య సైదా సూచించారు. శనివారం మండల పరిధిలోని పెనుమూడి గ్రామంలో మత్స్యశాఖ అధ్వర్యంలో ఆక్వా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ డి ఎఫ్ మాట్లాడుతూ యూనిట్ కు రూపాయి 50 పైసలు చొప్పున ఎకరానికి 26350 రూపాయలు సబ్సిడీ వస్తుందన్నారు . ఇప్పటివరకు అనుమతులు రిజిస్ట్రేషన్ లైసెన్స్ లేకుండా సాగు చేస్తున్న రైతులు గ్రామస్థాయి మత్స్య శాఖ అధికారులను సంప్రదించి వారి వద్ద ఉన్న ధ్రువపత్రాలను సమర్పించి లైసెన్స్ పొందాలని సూచించారు.లేనిచో ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ పొందెందుకు అనర్హులు అన్నారు. ప్రకృతి వైపరీత్యాల సంభవించినప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి పంట నష్టం కూడా అందుతుందని తెలిపారు. నిజాంపట్నం డివిజన్ పరిధిలో 15825 ఎకరాలకు గాను 7563 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని 8262 ఎకరాలకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ఆక్వా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మత్స్యశాఖ అధికారిని షేక్ కౌసర్ సిబ్బంది ఆక్వా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్స్, నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ




బాపట్ల, మేజర్‌న్యూస్: రోటరీ డిస్ట్రిక్ట్ 3150 లో సెప్టెంబర్ మాసం అక్షరాస్యత మాసం సందర్భంగా శనివారం స్థానిక రైలు పేట పార్కు దగ్గర ఉన్న మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థుని, విద్యార్థులకు, రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు ఏజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, మనవడు దర్షిక్ సాయి నందన్ సౌజన్యంతో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, నోటు బుక్స్, పెన్స్ పంపిణీ చేశారు. సందర్భంగా అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకుని మంచి ప్రయోజకులు కావాలని, తద్వారా స్కూలుకు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు. అదేవిధంగా కొత్త ఆంజనేయ ప్రసాద్ వారి మనవడు దర్షిక్ సాయి నందన్ ఇప్పటినుండే సేవా గుణం తో సేవ చేసే లక్ష్యంతో ముందుకు తీసుకు రావటాన్ని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, సీనియర్ రోటరీ సభ్యులు బూర్లె రామసుబ్బారావు, జెవి కృష్ణారావు పాల్గొన్నారు.

## గ్రామ శివారులో మృతదేహం కలకలం



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు గ్రామ శివారులో మృతదేహం కలకలం సృష్టించింది. స్థానికుల కథనం మేరకు మార్టూరు నుండి కొణిదెన రోడ్డు వైపు వెళ్లే మార్గ మధ్యంలో ఉత్తరం జపాన్ తుమ్మ చెట్లలో మగ మనిషి మృతదేహం కుళ్ళి పోయి ఉన్నట్లు వీఆర్వో కొమ్ము మోహనరావు తెలిపారు. మృతుడు వయస్సు సుమారు 40–45సం ఉంటుందని మృతదేహం ప్రక్కన మద్యం సీసా, గడ్డి మందు డబ్బా లభించాయని వీఆర్వ గుర్తించారు. వీఆర్వో సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## వెంకయ్య ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం

మార్టూరు, మేజర్‌న్యూస్: వెంకయ్య ఆశ్రమంలో రొటీరియన్ సోమిరెడ్డి జయప్రకాష్ కూతురు లక్ష్మి సహస్ర పుట్టినరోజు సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, మాజీ అధ్యక్షులు జాస్తి సాంబశివరావు, రొటీరియన్ మోటుపల్లి అంకయ్య, చల్లగుండ్ల శ్రీనివాసరావు, జయప్రకాష్ ఫ్యామిలీ మెంబర్స్ సమక్షంలో కేక్ కటింగ్ చేసి వృద్ధులకు అన్నదానం చేశారు. పుట్టినరోజు వేడుకలు ఆశ్రమంలో జరిపించినందుకు ఆశ్రమ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.




## ఎస్‌బిఎన్‌ఆర్‌ఎంలో ముందస్తు దసరా వేడుకలు

కొమరోలు, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని ఎస్బిఎన్ఆర్ఎమ్ పాఠశాలలో శని వారం నాడు పాఠశాల కరస్పాం డెంట్ బంధువుల నారాయణమ్మ ఆధ్వర్యంలో ముందస్తు దసరా వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పాఠశాల ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపల్ రేవతి అధ్యక్షత వహించారు. దసరా ప్రాముఖ్యతను గురించి పాఠశాల ప్రిన్సిపల్ రేవతి, ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డిలు విద్యార్థులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి దసరా ప్రాముఖ్యతను వివరిస్తూ, అమ్మవారి వేషధారణతో, నృత్యాలు, నాటికలతో ముందస్తుగానే పాఠశాలలో దసరా వేడుకలను ఘనంగా, సంతోషంగా జరుపుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో చూపరులను అలరించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకే వ్యాసరచన పోటీలు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: విద్యార్థుల మేదస్సు నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు వారి అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని వక్తలు పేర్కొన్నారు. చీరాలలోని శ్రీ రామకృష్ణ సేవా సమితి 14వ వార్షికోత్సవం సందర్భంగా, శనివారం ఉదయం శ్రీ పద్మశాలీయ బహూతమ్మ కళ్యాణ మండపంలో ప్రభుత్వ, ప్రైవేటు హైస్కూల్ విద్యార్థుల కోసం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. 1893లో చికాగో సర్వమత మహాసభలో స్వామి వివేకానంద ప్రసంగం ఆధారంగా తెలుగు, ఆంగ్ల భాషల్లో వక్తృత్వ పోటీలు జరిగాయి. తెలుగు వక్తృత్వంలో వేటపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి బొడ్డు సంకేత్ కుమార్ (ఆరవ తరగతి) ప్రథమ, అదే పాఠశాల విద్యార్థిని పి.మధుమిత (పదవ తరగతి) ద్వితీయ స్థానం పొందారు. కొత్తపేట బి.ఆర్.కె. హైస్కూల్ విద్యార్థి బి.జ్ఞానేష్ (ఏడవ తరగతి) తృతీయ స్థానం సాధించాడు. ఆంగ్ల వక్తృత్వంలో పేరాల శ్రీ సాయి హైస్కూల్ విద్యార్థి కె. ఫ్రాన్సి కుమార్, ఏ.కె. అండ్ కె. విద్యార్థి పి.కల్పన, శ్రీ వాసవి హైస్కూల్ విద్యార్థిని సి.హెచ్.లాస్య శ్రీలు సంయుక్తంగా ప్రథమ స్థానం దక్కించుకున్నారు. శ్రీ సాయి హైస్కూల్ విద్యార్థిని కె.శివా ప్రిన్స్ ద్వితీయ స్థానం పొందగా, బి.ఆర్.కె., శ్రీ సాయి, శ్రీ వాసవి, మదర్ థెరిస్సా హైస్కూల్ విద్యార్థులు సంయుక్తంగా తృతీయ స్థానం సాధించారు. జడ్జీలుగా ప్రతాప సాయి, డి.ఎస్.ఆర్. ఆంజనేయులు, కే.పద్మిని, వెంకట్రావు వ్యవహరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. సమకాలీన సమస్యలపై వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించగా, వాటి బహుమతులు అక్టోబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అందజేయనున్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి శ్రీనివాసరావు జామెట్రీ బాక్స్‌లు అందజేసి, భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమాన్ని బందా శక్తిధర్, కార్యదర్శి వివిఎస్ఎన్ మూర్తి, ట్రెజరర్ కారంపూడి మధు నిర్వహించగా, ఉమ్మిటి వేణుగోపాలరావు సహకారం అందించారు. పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కత్తితో బెదిరించి బంగారపు వస్తువులు దోచుకెళ్ళిన దోపిడీ దొంగ అరెస్ట్

## సుమారు 66 గ్రాముల బంగారపు వస్తువులు స్వాధీనం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ముద్దాయి వివరాలు: ఇరగంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, తండ్రి సుబ్బారెడ్డి(51) వసుందరానగర్, యోగిమల్లవరం, తిరుచానూర్, తిరుపతి. ముద్దాయి నేపధ్యం: ముద్దాయి స్వస్థలం తిరుచానూర్, తిరుపతి రూరల్, ఇతను కొన్ని చిన్న చిన్నవ్యాపారాలు చేసి వాటిలో సరైన లాభలు రాకపోయే సరికి, జల్సాలకు అలవాటుపడి, సులభంగా డబ్బులు సంపాదించాలని తలచి సోషల్ మీడియాలో సినిమాలు చూసి కత్తులతో బెదిరించి బంగారం లాక్కొని వెళ్ళటము మరియు మోస పూరిత మాటలు చెప్పి బంగారపు షాపుల్లో బంగారం ఎత్తుకొని వెళ్ళటము చేసే విధానం చూసి తనుకూడా మోసము చేసి డబ్బులు సులభంగా సంపాదించోచని ఉద్దేశ్యంతో మొదట గూడూరులో బంగారపు షాపుకి వెళ్ళి ప్రభుత్వ ఉద్యోగి అని నమ్మించి బంగారం తీసుకొని వెళ్ళి డబ్బులు మళ్ళి తెచ్చిస్తాను అని నమ్మపలికి మోసము చేస్తూ దొంగతనాలు మొదలుపెట్టినాడు. తర్వాత నెల్లూరు జిల్లా. అనంతపురం జిల్లా, తెలంగాణ ఏరియాల్లో మోసపూరితంగా బంగారం దొంగిలించినాడు.

**పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ:**

పై దొంగను అరెస్టు చేయటలో అత్యంత ప్రతిభ కనపరిచి, చోరి కాబడిన సొత్తును రికవరీ చేసిన ఒంగోలు సి.సి.ఎస్ సీఐ . జగదీష్ గని, గిద్దలూరు సిఐ సురేష్, ఎస్సై ఇమానియేల్ ని, ఒంగోలు సి.సి.ఎస్ సిబ్బంది అయిన ఎస్సై వి. వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ బాలంజనేయులు, కానిస్టేబుల్స్ కే.రవి, సిహెచ్ అంజిబాబు, పి. రఘు లను ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, క్యాష్ రివార్డ్‌ల ద్వారా అభినందించారు.

# ఇంజినీరింగ్ కాలేజీలో ఘనంగా డిప్లొమా డే వేడుకలు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక చీరాల ఇంజినీరింగ్ కాలేజి (అటానమస్)లో విద్యార్థులు డిప్లొమా డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్లకు చెందిన శాస్త్రవేత్త, ఎంటర్ప్రెన్యూర్ డా.అనంత నగేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కొల్లి రవికుమార్ విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ విద్యా జీవితంలో వారి అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ, ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులు మంచి ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా సిద్ధం కావాలని సూచించారు. విద్యార్థులలో ఉన్న ఉత్సాహం అపారమైందని, ఆ ఉత్సాహాన్ని జ్ఞానంతో మిళితం చేస్తే విజయాన్ని సాధించవచ్చని చెప్పారు. అలాగే విద్యార్థుల కొత్త ఆలోచనలను స్టార్టప్‌లుగా మలచేందుకు ప్రోత్సాహం అవసరమని ఆయన పేర్కొన్నారు. కళాశాల సి.యి.ఓ వేణు ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడే విధంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ జగదీష్ మాట్లాడుతూ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సాంకేతిక రంగంలో కూడా ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈసీ హెచ్ఓడి భవాని శంకర్, డిప్లొమా ఇన్‌చార్జ్ కె.రాజ్యలక్ష్మి, విభాగాధిపతులు ఎం.ఆశీర్వాదం, పీ.రజని తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు.

# డ్రోన్‌తో మందులు పిచికారి చేయడంపై అవగాహన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలో గ్రామంలో ఆత్మ సౌజన్యంతో వెలిగండ్ల మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో "డ్రోన్ ద్వారా మందులు పిచికారి చేయడంపై ప్రదర్శన క్షేత్రం నిర్వహించడం జరిగినది. ఈ ప్రదర్శన క్షేత్రంలో వెలిగండ్ల మండల వ్యవసాయ అధికారి శిల్పా, ఆత్మ బిటియం సురేఖ, రైతులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శన క్షేత్రం భాగంగా శిల్ప మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ ద్వారా మందులు పిచికారి చేయడం ద్వారా పంటలకు రసాయనాలను , ఎరువులను ఖచ్చితంగా, సమర్ధవంతంగా స్ప్రే చేయడానికి ఉపయోగపడుతుంది. అలాగే రసాయనాలకు రైతులు ప్రత్యక్షంగా బహిర్గతం కాకుండా రిమోట్ కంట్రోల్ ద్వారా వ్యవహరించవచ్చు. తెగుళ్ల వ్యాప్తి లేదా పురుగుల ఉధృతి ఎక్కువ అయినప్పుడు డ్రోన్ల ద్వారా వేగంగా వ్యాప్తిని నియంత్రించవచ్చు డ్రోన్ల ద్వారా నానో యూరియా, నానో డిఎపి వంటి వాటిని కూడా స్ప్రే చేయవచ్చని తెలిపారు.

# చిన్నారులకు ప్రాక్టీస్ వర్క్ షీట్‌ల పంపిణీ



చిన్నగంజాం, మేజర్ న్యూస్: మండలంలోని రామచంద్రనగర్ పాఠశాల నందు శనివారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు సిద్ధం నాగమల్ల శ్వరరావు దసరా సెలవులలో 1, 2 తరగతి చదివే పిల్లలు సమయంను వృధా చేయ కుండా తమ సమయంను సద్వినియోగం చేసుకునేవిధంగా చదువు కోవడానికి, ప్రాక్టీస్ చేయడానికి ఉపయోగపడే ఎఫ్ఎ2 సిలబస్‌కు సంబంధించిన ప్రాక్టీస్ వర్క్ షిట్‌ను బాలబాలికలకు పంపిణీ చేయడం జరిగింది.

# యేసురాజు కుటుంబాన్ని పరామర్శించిన గొట్టిపాటి లక్ష్మి

## పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చిన డాక్టర్ లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని చౌటపాలెం గ్రామానికి చెందిన రాచపూడి యేసు రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆ గ్రామ టిడిపి బూత్ ఇంచార్జి రాజేష్ కుమారుడు ఏసురాజు మృతిచేందగా విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గ్రామంలోని మృతుని నివాసం నకు వెళ్లి ఏసురాజు పర్థివధేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, నీటిసంగం డీసీ అధ్యక్షులు ఎలుగొండారెడ్డి, గ్రామ టీడీపీ నాయ కులు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# పామూరులో ఘన సన్మానం

## టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావును సన్మానించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బొల్లా నరసింహారావును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు ఘనంగా సన్మానించారు. శనివారం పట్టణంలోని మహాలక్ష్మి మిల్క్ ప్రోడక్ట్ ఆవరణంలోని బొల్లా నరసింహారావు క్యాంపు కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇరిగినేని రవీంద్రబాబు, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, గుర్రం వెంకటేశ్వర్లు, కోటపాటి నరసింహారావు యిర్రి కోటిరెడ్డి, కావేరి రసూల్, గుర్రాల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లు సమస్యలపై మంత్రికి వినతి



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా యూనియన్ నాయకులు శనివారం ఫీల్డ్ ఫీల్డ్ అసిస్టెంట్లు సమస్యలపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రతినెలా గౌరవ వేతనం 5,745 రూపాయలు మాత్రమే అందజేస్తున్నారని, అవి తమ కుటుంబాల జీవన బ్రతికి సరిపోనందున కనీసం 20 వేల రూపాయలు కనీస వేతనం చెల్లించే కృషి చేయాలని తెలిపారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లకు లైఫ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని కోరారు. తమ అవసరాలు నిమిత్తం ఫైవ్ జి సెల్ ఫోన్ ప్రభుత్వం తమకు అందజేయాలని తెలిపారు. అనుభవము, అర్హత కలిగిన వారికి ఉద్యోగంలో ప్రమోషన్ కల్పించి బదిలీ విధానం ప్రవేశపెట్టాలని తెలిపారు. 17 సంవత్సరాల నుండి చాలీ చాలని జీతాలతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని తమను ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.జాన్ బాబు, డి.వంశీకృష్ణ, రామారావు, వెంకట్రావు, శ్రీహరి, శ్రావణి, పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# చెత్త నుంచి సంపద సృష్టిస్తున్న చంద్రబాబు

## ప్లాస్టిక్ వ్యర్థాల నివారణతోనే కాలుష్య నివారణ: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: చెత్తపై పన్నును జగన్ విధిస్తే అదే చెత్త నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంపద సృష్టిస్తున్నాడని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. విజనరీ లీడర్, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం కార్యక్రమం లో భాగంగా శనివారం దర్శి పట్టణం, 18వ వార్డ్ లోని జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ప్రతిజ్ఞ దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూప్లాస్టిక్ వ్యర్థాల నివారణతోనే కాలుష్య నివారణ సాధ్యమని ఆది ప్రజల చేతుల్లోనే ఉంటుందన్నారు. ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ డబ్బాల నివారణకు స్వచ్ఛందంగా ప్రజలు చైతన్యంతో కట్టడి చేసుకోవాలని ఆమె వివరించారు. పరిసరాల పరిశుభ్రత కాలుష్య నివారణ చేసుకుని మొక్కలు పెంచే కార్యక్రమానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు అడవులను కాపాడేందుకు చేస్తున్న కృషి మీరు చూస్తున్నారు. నేడు మాచర్లలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. అసెంబ్లీలో పవన్ కళ్యాణ్ కాలుష్య నివారణకు ప్రజా చైతన్యం అవసరమని ఫ్యాక్టరీలపై కక్ష సాధింపులు సరైన విధానం కాదని స్పష్టం చేశారు. ప్రజలు చైతన్యంతో మొక్కలను పెంచాలని అడవుల ను కాపాడాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ప్రతి పౌరుడు బాధ్యతతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేయాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పిలుపునిచ్చారు. గత జగన్ ప్రభుత్వం కక్ష సాధింపులతో అనేక ఫ్యాక్టరీలను మూసివేసిందని ముఖ్యంగా ఆనాటి తెలుగుదేశం పార్టీ ఎంపీ గల్లా జయదేవ చెందిన అమర్నాథ్ బ్యాటరీ కంపెనీని మూసివేస్తే జయదేవ్ తెలంగాణ లో ఆ కంపెనీని స్థాపించి ఎంతో మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడ్డార న్నారు. ఆనాడు జగన్ ప్రభుత్వం చెత్త పై పన్ను విధించి ప్రజల ను దోచుకుంటే చంద్రబాబు చెత్త నుండి సంపాదన సృష్టిస్తూ పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుందని డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు సొసైటీ అధ్యక్షులు కలవకలను చంద్రశేఖర్ మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరావు ప్రధాన ఉపాధ్యాయులు షేక్‌ఖాదర్ మస్తాన్ పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, మున్సిల్ వైస్ చైర్మన్ స్టీవెన్, కౌన్సిలర్ నారపుశెట్టి ధనలక్ష్మి, ఇతర వార్డ్ కౌన్సిలర్లు, నీటిసంగం డీసీ వెలుగొండారెడ్డి, క్లస్టర్లు, యూనిట్ బూత్ ఇంచార్జిలు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, మహిళలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## నేడు మర్లపాడులో పలువురి నాయకుల విగ్రహావిష్కరణ

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మర్లపాడు గ్రామంలో మాజీ మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు 18వ, వర్ధంతిని పురస్కరించుకొని మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు, మాజీ మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు, టిడిపి నాయకులు దివంగత పరిటాల రవి విగ్రహా ఆవిష్కరణ జరుగునని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తెలిపారు, అలాగే తూర్పు నాయుడుపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన ప్రహరీ, తరగతుల గదులు ప్రారంభం తోపాటు పలు అభివృద్ధి కార్యక్రమంలో జరుగునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, లావు కృష్ణదేవరాయలు, ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనసభ్యులు, పలువురు కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దామచర్ల సత్య తెలిపారు.

## విద్యార్థి దశ నుంచే పారిశుధ్యంపై అవగాహన కలిగి ఉండాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని,విద్యార్థులు పాఠశాల దశ నుండే పారిశుధ్యం, పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్గి ఉండాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం పురపాలక సంఘంలో స్వచ్ఛత హీ సేవ 2025లో భాగంగా కనిగిరి మోడల్ స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల వేరు వేరు సేకరణ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం,శుభ్రతను అలవాటు చేసుకోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు హ్యూమన్ చైన్ ఏర్పాటుచేసి "ఎస్ హెచ్ ఎస్ 2025" అనే సందేశాన్ని ప్రతిబింబించారు.అనంతరం విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, శానిటరీ సెక్రటరీలు, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పరిష్కారానికి వ్యాపారులు సహకరించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వ్యాపారులు సహకరించాలని ఎస్సై టి.శ్రీరామ్ అన్నారు. డిఎస్పీ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ఎస్సై టి.శ్రీరామ్ తన సిబ్బందితో కలిసి దుకాణా దారులు తమ వస్తువులను డ్రైనేజి ఫుట్ పాత్‌లపై పెట్టడాన్ని గుర్తించి వాటిని తొలగించారు. అలాగే ద్విచక్ర వాహనాలు ఎక్కడ పడితే అక్కడ పెట్టకుండా చర్యలు చేపట్టారు. తోపుడు బండ్ల వ్యాపారులు, టిఫిన్ బండ్ల వ్యాపారులకు తగు సూచనలు చేశారు. ఇకపై నిరంతరం విజిబుల్ పోలీసింగ్ చేస్తూ రహదారి ఆక్రమణలు తొలగించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల పొన్నూరు వెళ్లే రోడ్డులో ఎర్ర కాలువ పక్కన ఉన్న పంట కాలువలో మృత దేహం కలకలం రేపింది. శనివారం కాలవలో కొట్టుకు వచ్చిన మృత దేహాన్ని చూసి స్థానికులు ఆందోళన చెందారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కొట్టుకొచ్చిన మృతదేహం గురించి ఆరా తీస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఉనికి కోసం వైసిపి నాయకుల తాపత్రయం

అబద్ధాలు అసత్య ప్రచారాలు చేయడమే వైసీపీ నాయకుల లక్ష్యం

నేషనల్ మెడికల్ బోర్డు నుండి జగన్ ఎన్ని కాలేజీలకు అనుమతి తీసుకున్నాడు

ప్రజలను తప్పుదారి పట్టించేందుకు వైసిపి నానా తంటాలు

ప్రజాధనంతో భారతి రెడ్డికి ప్యాలెస్‌లు

వైకాపాకు అసెంబ్లీ వద్దు మండలి ముద్దు.

వైసిపి నేతలపై మండిపడ్డ సోమేపల్లి శ్రీను



దర్శి, మేజర్‌న్యూస్: వైసిపి నాయకులు ఉనికి కోసమే తాపత్రయలు పడుతున్నారని ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరని ముండ్లమూరు మండల టిడిపి మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను అన్నారు. మెడికల్ కాలేజీలు పేరుతో మరోసారి ప్రజలను మోసం చేయడానికి జగన్ కంకణం కట్టుకున్నారని వాటిని ప్రజల నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. నేషనల్ మెడికల్ బోర్డు నుండి రాష్ట్రానికి ఎన్ని మెడికల్ కాలేజీలకు అనుమతి తీసుకున్నాడు. ఎన్ని కాలేజీలు కట్టరాని, అబద్ధాల ప్రచారాలు చేస్తున్నారని ఆయన అన్నారు. మెడికల్ కాలేజీలు పేరుతో బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని భారతి రెడ్డికి ప్యాలెస్‌లు కట్టడం తోనే సరిపోయింది అన్నారు. మెడికల్ కాలేజీలు పేరుతో ప్రజాధనాన్ని యదేచ్ఛగా దుర్వినియోగం చేసారున్నారు. అమరావతి ప్రజా రాజధాని అమరావతిని స్మశానం అని వైసిపి నాయ కులు అని అదే చోట నుండి ఐదేళ్లపాటు ఎలా పరిపాలన చేశారని ఆయన ప్రశ్నించారు. జీతాల రూపంలో లక్షల లక్షలు ప్రజాధనాన్ని జీతాలుగా తీసుకుంటూ అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యల గురించి వైసీపీ నాయకుల ప్రస్తావించారని అదే పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు మాత్రం శాసనమండలి హాజరవుతారని అసెంబ్లీకి ఎందుకు వెళ్లారు శాసన మండల కి ఎందుకు వెళ్తున్నారని శ్రీను ప్రశ్నించారు. జగన్ రెడ్డి ఫేక్ వీడియోలు తో ప్రజలను నమ్మించాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు మెడికల్ బోర్డు కాలేజీలకు అనుమతులు ఉండవు కానీ నేను కాలేజీలు కడతానని జగన్ ప్రజలను మోసం చేశారని ఆయన అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలు మాట్లాడి పరిష్కరించడానికి కృషి చేయాలి గాని అసత్య ప్రచారాలు మానుకోవాలని వైసీపీ నాయకులుకు సోమేపల్లి శ్రీను హితవు పలికారు.

## పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం పురపాలక సంఘము ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ నెల థీమ్ 'గ్రీన్ ఏపీ' కింద పట్టణంలోని పొదిలి రోడ్ బైపాస్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్, మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా ఈ సేవా కార్యక్రమాలు పట్టణం వ్యప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవులు, గుడ్ హెల్ప్ రమేష్, కూటమి నాయకులు యారవ శ్రీనివాసులు, తమ్మనేని వెంకటరెడ్డి ,తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, అచ్చాల రవి ,వివిఆర్ మనోహర్, కొట్టే నాగ ప్రసాద్ ,బాలబాబు, షేక్ అహ్మద్, పెన్నా వెంకటేశ్వర్లు, అంజి,పెన్నా వెంకటేశ్వర్లు,షరీఫ్, కరణం అరుణ, వాజిదా, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, సచివాలయ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



కనిగిరి, మేజర్‌న్యూస్: జననీ చారిటబుల్ ట్రస్ట్,శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో స్థానిక అమరావతి గ్రౌండ్‌లో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. కంటి వైద్య శిబిరంకు 340 మంది హాజరు కాగా వారిలో 169 మంది కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. డాక్టర్ ప్రియాంక మరియు శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది బీపి షుగర్, కంటి పరీక్షలు చేశారు. ఆపరేషన్‌కు ఎంపికైన వారిని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో 21వ తేది 66 మంది,23న 103 మంది అమరావతి గ్రౌండ్స్ నించి తరలివెళ్లనున్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: ఎంపిడిఓ

కనిగిరి, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపిడిఓ ఓ ప్రభాకర శర్మ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర –స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏరువారిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. అనంతరం స్వస్థ నారి సశక్తి పరివార అభియాన్ మెడికల్ క్యాంపులో పాల్గొని పరిశీలించారు. వైద్య శిబిరంలో రోగులకు మందులు పంపిణీ చేశారు .అనంతరం రైతు సేవాకేంద్రం లో రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దమ్ము వెంకటయ్య, పంచాయితీ కార్యదర్శి వేల్పుల రవి కుమార్, గ్రామ పెద్దలు నాగిరెడ్డి ,పెద్దన్న ,ఎమ్ ఎరుకల రెడ్డి, బుజ్జి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల సమస్యలను పరిష్కరిస్తాం

## 'లోక కల్యాణ మేళా'ను సద్వినియోగం చేసుకోవాలి - శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: వీధి వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'లోక కల్యాణ మేళా' కార్యక్రమాన్ని ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు. వ్యాపారస్తులు అందరూ లోకకల్యాణం మేళా వంటి వినూత్న పథకాన్ని ఉపయోగించుకొని, వారి వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మొదటి విడతగా రూ 15000ను రెండో విడతకు రూ 25 వేలను మూడో విడతగా రూ 50 వేలు రుణం పొంది వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. హెల్త్ క్యాంప్స్, ఎఫ్ఎస్ఎస్ఏ సర్టిఫికెట్ ట్రైనింగ్ ఏర్పాట్లు చెయ్యడం ఆహార భద్రతకి సంబంధించిన ట్రైనింగ్ వీధి వ్యాపారులకు ఉపయోగించుకోవాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. శ్రీహరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, మున్సిపల్ యంత్రాంగం, పార్టీ శ్రేణులు ఉన్నారు.

# భారతదేశాన్ని విశ్వగురుగా నిలుపుతున్న నేత మోడీ

### క్విస్‌లో మేధావుల సదస్సులో సూర్య కల్యాణ్ చక్రవర్తి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారతదేశ ప్రధాని నరేంద్ర మోడి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాల్లో భాగంగా స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం మేధావుల సదస్సు ఏర్పాటు చేశారు. ప్రధాని మోడి చేస్తున్న అభివృద్ధి, ఆయన గొప్పతనం, ఆయన చేస్తున్న దేశసేవ మేధావుల ద్వారా తెలియాలనే ఉద్దేశంతో ఈకార్యక్రమం నిర్వహించినట్లు సదస్సుకి అధ్యక్షత వహించిన ప్రకాశం జిల్లా బీజేపీ అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు తెలిపారు. మోడీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం అని, అందుకే ఆయన పుట్టిన రోజు సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. మోడి ప్రధాని అయిన తర్వాత రామమందిర నిర్మాణం, ఆర్టికల్ 370రద్దు, ఆపరేషన్ సిందూర్ తదితర చారిత్రాత్మక విషయాలు జరిగాయని, అది మోడీ గొప్పతనం అని



ఆయన తెలియజేశారు. అనంతరం మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ సెల్స్ కో - కన్వీనర్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి మోడీ మన దేశాన్ని ప్రపంచంలో విశ్వగురువుగా నిలబెడుతున్నారని, వికసిత భారత్ లక్ష్యంతో ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించి, మోడీ గురించి అందరం మాట్లాడుకోవడం సంతోషంగా ఉందని, ఆయన స్ఫూర్తిదాయకమైన జీవితం గురించి, ఆయన ఆలోచనల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కొమ్ము నర్సింగరావు మాట్లాడుతూ.. 11 ఏళ్లలో ఎలాంటి అవినీతి మచ్చ అనేది లేకుండా మోడీ, ఆయన మంత్రి వర్గం పరిపాలన చేస్తున్నారని, ఇది ఒక అద్భుతం అని చెప్పారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ సి.వి.రామకృష్ణ మాట్లాడుతూ మోడీ జీవితం నుంచి మనం చాలా విషయాలు నేర్చుకోవాలని చెప్పారు. టీ అమ్మే వ్యక్తి దేశ ప్రధాని ఎలా అయ్యాడు...? ఎందుకు అయ్యాడు...? అనే విషయం వెనుక ఉన్న విషయాల గురించి మనం ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బొద్దులూరి ఆంజనేయులు, బీజేపీ నాయకులు, డాక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండలంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.మరియదాసు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మరియదాసు మాట్లాడుతూ వ్యాపారదారులు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాల్ యజమానులు పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడంలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇల్లు, దుకాణం, పరిసరాలు శుభ్రంగా ఉంచితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఆత్మ నాయుడు, ఏపిఓ మోషే, స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ కె.శామ్యూల్, మాజీ ఆర్మీ సైనికుడు వెంకటేశ్వర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. మహిళా కార్మికులు పరిశుభ్రత పనుల్లో చురుకుగా పాల్గొని గ్రామ శుభ్రతకు తోడ్పాటు నందించారు.

## మన పరిసరాలను మనమే శుభ్రం చేసుకోవాలి: ఎంపిపి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం నిర్వహిస్తున్న 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్'లో భాగంగా శనివారం తూర్పు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందితో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు మౌనిక స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్‌పై సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర చైర్మన్. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు మౌనిక మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ప్రజలు ఎవరైనా సరే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ఆర్ఎంపీలు దగ్గర వైద్య పరీక్షలు చేయించుకుంటే వారు అధిక మోతాదులో మందులు వాడటం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని కాబట్టి ప్రజలు ఎవరు ఆర్ఎంపీల దగ్గరికి వెళ్లకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు వచ్చి వారి ఆరోగ్య



పరీక్షలు చేయించుకోవాలి సూచించారు. నాగంబోట్ల పాలెం సొసైటీ చైర్మన్ వల్లప నేని సుబ్బయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా తీసుకుని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మీరా మొహిద్దీన్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హెచ్ఈఓ చంద్రశేఖర్ బాబు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## కె.వి.పాలెంలో 12 మంది ఎస్టీ పిల్లలకు బర్త్ సర్టిఫికెట్లు పంపిణీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని కె. వి. పాలెంలో పి4 పురస్కరించుకొని గ్రామ సచివాలయం సిబ్బంది 15 కుటుంబాలు ఎస్టీ (యానాధులు)లను గ్రామంలో మ్యాపింగ్ నమోదుచేసి వారి కుటుంబాల లోని 10సంవత్సరాల లోపు బాలురు మరియు బాలికలు మొత్తం 12 మందికి డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, పుట్టా రాంబాబు, పుట్టా వెంకట్రావు, బొడ్డు రామారావు మరియు



ఎం.సందీప్, పంచాయతీ సెక్రటరీ ఎం. శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ - ప్రతినెల మూడవ శనివారం కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పురపాలక సంఘం నందు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా రాచర్ల రోడ్డులోని సాయి కృష్ణనగర్‌లో గల టెర్రస్ గార్డెన్ గల ఇంటిని కమిషనర్ ఐవి రమణ బాబు శానిటేషన్ సెక్రటరీలతో కలిసి సందర్శించి టెర్రస్ గార్డెనింగ్ చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే పురపాలక సంఘం వారు టెర్రస్ గార్డెన్, ఇంటి పంటలు ఏర్పాటు చేసే వారికి తమ వంతు సహకారం అందిస్తామని పురపాలక ప్రజలు ఈ విధమైనటు వంటి వినూత్న ఆలోచనలతో పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలియచేశారు. కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథి అయినటువంటి మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు దత్త బాలీశ్వరయ్య, కమిషనర్ ఐవి రమణ బాబు, చైర్మన్ వెంకటసుబ్బయ్య, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు దత్త బాలిశ్వరయ్య, పట్టణ టిడిపి అధ్యక్షులు చానా షానేషా వలి, వార్డు కౌన్సిలర్ లొక్కు రమేష్, బిల్లా రమేష్ యాదవ్, ఎర్రమల శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పుర ప్రముఖులు మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ జైలును తనిఖీ చేసిన న్యాయమూర్తి భారతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి స్థానిక సబ్ జైలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విచారణ ఖైదీలు, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో శిక్ష పడిన ఖైదీలతో మాట్లాడుతూ ఏవైనా కేసుల సమస్యలు ఉంటే మండల న్యాయ సేవాధికార సంస్థకు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఖైదీలకు కల్పిస్తున్న సదుపాయాల గురించి ఆరా తీశారు. మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఖైదీలకు అందుతున్న వైద్య సదుపాయాలను మరియు ఖైదీలకు కల్పిస్తున్న వసతులతో పాటు ప్రాంగణ పరిస్థితులను పరిశీలించారు. అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలు నేరాలకు కారణమవుతాయని, తద్వారా కుటుంబ సభ్యులు ఎంతో వేదన చెందుతారని, ఎవరు ఉద్వేగాలకు లోను కాకుండా సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. తద్వారా సమాజంలో, కుటుంబంలో శాంతి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ యస్.కె. ఇబ్రహీం షరీఫ్, గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్,అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కె. భరత్ చంద్ర,జైల్ సూపరెండెంట్ యూ. లింగా రెడ్డి, లీగల్ ఎయిడ్ న్యాయవాది ఎన్.అహల్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధన రావు, తదితరులు పాల్గొన్నారు.

## సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన అన్నా

మార్కాపురం, మేజర్ న్యూస్: హైదరాబాద్ గచ్చిబౌలి నందు సజ్జల రామకృష్ణారెడ్డిని గిద్దలూరు మాజీ శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, వారి తనయుడు అన్నా కృష్ణచైతన్య మర్యాద పూర్వకంగా కలిశారు.

